
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



తూర్పుగోదావరి
జిల్లా వార్తలు

బుధవారం 5 నవంబరు 2025 | 5

34 బైక్‌లు, ఆటో స్వాధీనం

రాజమహేంద్రవరం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ప్రకాశంనగర్ పీఎస్ పరిధిలోని సీఐ బాజీలాల్ నారాయణపురం, ఆవ రోడ్, రాజానగరం పీఎస్ పరిధిలో సీఐ ప్రసన్న వీరయ్య గౌడ్ ఆధ్వర్యంలో తొర్రేడు, ఇతర చోట్ల ఆయా సీఐల పర్యవేక్షణలో మంగళవారం తెల్లవారుజామున ఆయా ప్రదేశాల్లోని నివాస ప్రాంతాలకు పోలీసులు చేరుకొని బృందాలుగా ఏర్పడి గృహాలు, పరిసరాలతో పాటు ఐదుగురు పాత నేరస్తుల ఇళ్లను తనిఖీలు చేశారు. ఎస్పీ నరసింహ కిశోర్ మాట్లాడుతూ కార్డన్ అండ్ సెర్చ్‌లో 200 వాహనాలను తనిఖీ చేసి రికార్డులు సరిగాలేని 34 ద్విచక్ర వాహనాలను, ఒక ఆటో సీజ్ చేశామన్నారు.



అప్పటి వరకూ ఎండ.. ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది.. చూస్తుండగానే వాన కురిసింది.. ఏకంగా గంటన్నర సేపు వదలకుండా వాన చినుకులు పడుతూనే ఉన్నాయి. దీంతో రోడ్లు కాలువలుగా మారాయి.

కురిసింది వాన..

గ్రామీణులకు గృహ వసతి

- 30లోపు దరఖాస్తుల స్వీకరణ
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కీర్తి

రాజమహేంద్రవరం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలు ఈ నెల 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు.కలెక్టరేట్ నుంచి మంగళవారం ఆమె హౌసింగ్ పీడీ నాతి బుజ్జితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్రం ప్రధానమంత్రి ఆవాస్ యోజన- గ్రామీణ పథకం 2.0 కింద గృహ సౌకర్యం కల్పించనుందని తెలిపారు.ఈ మేరకు అర్హులను ఎంపిక చేయాలని రాష్ట్రానికి సూచనలు ఇచ్చిందన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలోనూ స్థలం ఉండి ఇల్లు లేని పేదలను గుర్తించి ఆవాస్ యాప్ ద్వారా వివరాలు నమోదు చేయించాలన్నారు. అర్హులు తమ గ్రామ సచివాలయం పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్,లేదా గృహ నిర్మాణ శాఖ ఏఈ కార్యాలయం ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. లబ్ధిదారుల అర్హత నిర్ధారణకు అవసరమైన పత్రాలు సమర్పించాలని సూచించారు. లబ్ధిదారుడికి పక్కా ఇల్లు ఉండకూడదు. పూర్వం గృహ నిర్మాణ పథకాల్లో లబ్ధి పొంది ఉండకూడదని తెలిపారు. తగిన పత్రాలతో దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ సూచించారు.

ఇదీ వెలుగుబంద కాలనీ.. ఈ కాలనీ దివాన్‌చెరువు ఊరికి 5 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. వెళ్లడానికి ఆటోలు ఉండవు.. అడవి మధ్య నుంచి రహదారి అన్నట్టు ఉంటుంది.. ఒంటరిగా వెళ్లడం కష్టమే. అటువంటి ప్రాంతంలో రాజమహేంద్రవరం పట్టణవాసులకు స్థలాలు ఇచ్చారు. నగరం నుంచి స్థలం వద్దకు వచ్చి వెళ్లాలంటే రూ.2 వేలు ఖర్చు.. అందుకే ఇక్కడ 11 వేల మంది ఇళ్ల నిర్మాణం చేపడితే ఉండేది మాత్రం 100 మంది.. అందులోనూ కొందరు ఇళ్లకు తాళాలు వేసుకుని వెళ్లిపోయారు. ఇదీ జగనన్న కాలనీలది ఇదే పరిస్థితి.



గూడు..చూడు!

పేదింటి కలత?

- వెంటాడుతున్న వైసీపీ తప్పిదాలు
- జిల్లాలో 429 లేఅవుట్లు
- అనేక చోట్ల అధ్వానం
- 62,624 ఇళ్లు శాంక్షన్
- వందల్లోనే గృహ ప్రవేశాలు
- కూటమి ప్రభుత్వం దృష్టి
- త్వరలో 10,794 గృహ ప్రవేశాలు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

పేదల ఇంటి కలనెరవేరేదెపుడో.. ఏళ్ల పాటు అద్దె ఇళ్లలో బతుకీడుస్తూ ప్రభుత్వం ఇళ్లు కట్టిస్తుందని ఆశపెట్టుకున్న కుటుంబాలు వేల సంఖ్యలోనే ఉన్నాయి.అయితే గత వైసీపీ ప్రభుత్వం పేదలకు ఆశ చూపి నిలువునా ముంచింది. జగనన్న కాలనీల పేరిట పనికిరాని స్థలాలను ఎంపిక పేదలకు ఇచ్చింది. అక్కడ ఇళ్లు కట్టలేరు.. కట్టుకున్నా ఉండలేరు. దీంతో అప్పటి తప్పిదాలు ఇంకా వెంటాడుతున్నాయి. కేవలం వందల్లో మాత్రమే పేద ప్రజలు ఆయా కాలనీల్లో ఇళ్లు కట్టుకున్నారు. కానీ అక్కడి పరిస్థితులు నివాస యోగ్యంగా లేక నేటికీ ఇబ్బంది పడుతున్నారు. మౌలిక సదు పాయాల్లేకపోవడంతో కొత్తవారెవరూ అక్కడకు రావడంలేదు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం త్వరలో 10,794 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి సామూహిక గృహ నిర్మాణాలు చేయడానికి సిద్ధం అవుతుంది. అయితే కాలనీలు మాత్రం నేటికీ సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నాయి.

జిల్లాలో 429 లేఅవుట్లు..

గత వైసీపీ ప్రభుత్వం పేదలందరికీ ఇళ్లు ఇస్తామని జిల్లాలో 429 లేఅవుట్లు వేసింది. పథకం ఆరంభంలో మూడు ఆప్షన్స్ ఇచ్చింది.. అందులో ప్రభుత్వమే ఇళ్లు కట్టిస్తుందని ఒక ఆప్షన్.. ఈ ఆప్షన్‌కే ఎక్కువ మంది మొగ్గు చూపడంతో గత వైసీపీ ప్రభుత్వం మాట మడతేసింది. ఆ ఆప్షన్ పక్కన పెట్టేసింది. మొదటి దశ కింద 45,051 ఇళ్లు, స్వంత స్థలాలు ఉన్నవారికి 17,573 ఇళ్లు మంజూరు చేసి హడావిడి చేసింది. అయితే ఇళ్ల నిర్మాణాలు ముందుకు సాగలేదు. స్థలాలు అంటూ ఇచ్చేశారు. పనికిరాని భూములను ఇళ్ల స్థలాలుగా కేటాయించేశారు. రాజమహేంద్రవరంలో జరిగిన సంఘటనే అందుకు ఉదాహరణ. బూరుగుపూడి ఆవ భూముల గురించి తెలియని వారుండరు.అటువంటిది వందలాది ఎకరాలను కోట్లాది రూపాయల పోసి కొనుగోలు చేసేశారు. చినుకుపడితే ఆవ భూముల్లో రెండు తాడి చెట్లు ఎత్తున నీరు నిలిచిపోతోంది. అటువంటి భూముల్లో ఇళ్ల పట్టా లిచ్చేశారు.. తీరా జనం తిరగబడడంతో వెనక్కి తగ్గారు. ప్రస్తుతం ప్రజలు జీవించడానికి అనుకూలంగా లేని లేఅవుట్లను కూటమి ప్రభుత్వం గుర్తించింది.

త్వరలో కూటమి గృహ ప్రవేశాలు

కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చి నోటీసులివ్వడంతో పాటు తామే అదనంగా కొంత డబ్బు ఇచ్చి కడతా మంటే కొందరు ముందుకు వచ్చారు. ప్రస్తుతం పాత కాలనీల్లో ఇళ్లను సాధ్యమైనంత వరకూ పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్లను పూర్తి చేసి గృహప్రవేశాలు చేయాలనే లక్ష్యంతో ఉంది. దీనిలో భాగంగా జిల్లాలో 10,794 ఇళ్లను పూర్తి చేసే లక్ష్యంతో ఉంది. ఇప్పటి వరకూ 7394 ఇళ్ల ను నిర్మించింది.ఇంకా 3400 ఇళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని కూడా పూర్తి చేయాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం పనిచేస్తోంది. ఈ ఇళ్లతో పాటు కొత్తగా లబ్ధిదారులకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, అర్బన్ ప్రాం తంలో రెండు సెంట్ల స్థలంతో ఇళ్ల నిర్మించే యోచనలో ఉంది.

ఏ నియోజకవర్గంలో ఎన్ని పెండింగ్..

అనపర్తి నియోజకవర్గంలో 1684 లక్ష్యంకాగా 650 పూర్త య్యాయి. ఇంకా 1034 వివిధ దశల్లో ఉన్నాయి. రాజమండ్రి రూరల్‌లో మొత్తం 514 లక్ష్యం కాగా 267 పూర్తయ్యాయి. 247 పూర్తి కావాల్సి ఉంది. రాజానగరంలో 824 లక్ష్యంకాగా 513 పూర్తయ్యాయి.311 పెండింగ్‌లో ఉన్నాయి. రాజమండ్రి అర్బన్‌లో 3060 లక్ష్యంకాగా 2953 పూర్తయ్యాయి. 143 పూర్తి కావాల్సి ఉంది. గోకవరంలో 211 లక్ష్యం కాగా 144 పూర్త య్యాయి.67 పూర్తి చేయాల్సి ఉంది. కొవ్వూరు నియోజక వర్గంలో 1724 లక్ష్యం కాగా 889 పూర్తయ్యాయి. 835 పూర్తి కావలసి ఉంది.నిడదవోలు నియోజక వర్గంలో 1005 లక్ష్యంకాగా 638 పూర్తయ్యా యి. 367 పూర్తి కావాల్సి ఉంది. గోపాలపురం నియోజక వర్గంలో 1736 లక్ష్యంకాగా 1340 పూర్తయ్యాయి. ఇంకా 396 పూర్తి కావాల్సి ఉంది.

అధ్వానంగా కాలనీలు..

మౌలిక సదుపాయాల్లేక కాలనీలు భయంకరంగా ఉన్నాయి. విద్యుత్ సౌకర్యం ఒకటే ఉంది. ప్రధాన రోడ్లు లేవు. ఇంటర్నల్ రోడ్లు లేవు.మంచినీటి సౌకర్యం లేదు. ఎవరైనా ఇల్లు కట్టు కుందామంటే అక్కడకు నిర్మాణ సామగ్రి తీసుకుని వెళ్లే దారి లేదు. మౌలిక సదుపాయాలు లేకపోవడంతో కొందరు ఇబ్బంది పడుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నమ్మకం కలిగి ఇపుడిపుడే ముందుకు వస్తున్నారు.





టీచర్లకు.. పరీక్ష

ప్రభుత్వ ఉపాధ్యాయులకు తప్పనిసరి

- 2011 ముందు వారికి అమలు
- రెండేళ్లలో ఉత్తీర్ణతకు అవకాశం
- 23 వరకు దరఖాస్తు గడువు
- డిసెంబర్ 10న పరీక్ష
- టెట్‌కు పెరిగిన డిమాండ్

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

టెట్..టీచర్స్ ఎలిజిబులిటీ టెస్ట్.. ఉపాధ్యాయ వృత్తిని చేపట్టేవారందరూ తప్పనిసరిగా ఎదుర్కోవాల్సిన పరీక్ష..ఈ పరీక్ష పాసైతేనే.. పాఠాలు చెప్పేందుకు అర్హులు. మరో వైపు ప్రభుత్వ పాఠశాలైనా.. ప్రైవేటు స్కూలైనా.. బడిలో పాఠాలు బోధించాలంటే ఈ పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాల్సిందే. 2011కి ముందు ఉపాధ్యాయులుగా విధుల్లోకి చేరిన వారందరూ ఈ పరీక్ష రాయాల్సిందే. రెండేళ్లలో టెట్ ఉత్తీర్ణత సాధించాలి.. ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలివి. ఈ నిబంధనలతో ఉపాధ్యాయులు పరీక్షకు సన్నద్ధం కావాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

23వరకు దరఖాస్తు గడువు

నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులతో పాటు ఈసారి ఇన్ సర్వీస్ టీచర్లకు టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్(టెట్) ఉత్తీర్ణత తప్పనిసరి చేయడంతో పరీక్ష నిర్వహణకు ప్రభుత్వం షెడ్యూల్ ఖరారు చేసింది. ఈ నెల 23వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాల్సి ఉంది. డిసెంబర్ 10న పరీక్ష ఉండడంతో పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. డిసెంబర్ 3 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. 150 మార్కుల చొప్పున రెండు పేపర్లను రాయాలి. డిసెంబర్ 10వ తేదీ ఉదయం 9.30 నుంచి ఒక సెషన్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మరో సెషన్ ఇలా రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తారు. వచ్చే ఏడాది జనవరి 2న టెట్ కీ విడుదల చేయనున్నారు. తుది కీ జనవరి 13న ప్రకటించిన అనంతరం 19న టెట్ ఫలితాలను ప్రకటించనున్నారు.

పది వేల మందిపైనే పరీక్షకు..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పది వేల మంది వరకూ ఇన్‌సర్వీస్‌లో ఉపాధ్యాయులు టెట్ రాయాల్సి ఉంటుంది. జిల్లాలో 6 వేల మంది ఉపాధ్యాయులు ఉన్నారు. వీరిలో నగం మందికి పైగా టెట్ రాయాల్సి ఉంది. 2012, 2014, 2018, 2025 నుంచి టెట్‌లో ఉత్తీర్ణులైన వారినే డీఎస్సీకి ఎంపిక చేస్తున్నారు. పేపర్-1, 2 క్వాలిఫై అయిన వారు మాత్రమే ఎంపిక య్యారు. 2011కు ముందు ఉద్యోగాల్లో చేరిన వారందరూ కచ్చితంగా టెట్ రాయాలి. ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఆదర్శ పాఠశాల, గురుకుల, మునిసిపల్ పాఠశాలల్లోను, గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న వారికి ఇదో పెద్ద పరీక్షలా ఉంది. టెట్ ప్రకటనపై ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఈ పరీక్షను ఎలా ఎదుర్కోవాలా అని 2011కి ముందు ఎంపికైన అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. 1994, 1996, 1998, 2000, 2001, 2002, 2003, 2008 డీఎస్సీ ఉపాధ్యాయులు తప్పనిసరిగా టెట్ రాయాలి.ఇదిలా ఉంటే 2030 ఆగస్టు 31న ఉద్యోగ విరమణ చేయనున్న ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్ గ్రేడ్-2, హెచ్ఎం తదితర కేడర్ల ఉపాధ్యాయులకు ఈ టెట్ నుంచి మినహాయింపునిచ్చారు.ఉపాధ్యాయ సంఘాలు టెట్ అర్హతపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని సంఘాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్లు దాఖలు చేశాయి. ఇన్ సర్వీస్ టీచర్లకు మినహాయింపు కోరుతూ కొంత మంది ఎమ్మెల్సీలు మంత్రి లోకేశ్‌ను కలిశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఎదురుచూస్తున్నారు.



పాట్‌హోల్ ఫ్రీ సిటీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాసు, కమిషనర్ రాహుల్ మీనా

గుంతల్లేని నగరంగా తీర్చిదిద్దుతాం

పాట్‌హోల్ ఫ్రీ సిటీ కార్యక్రమం ప్రారంభంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : రాజమహేంద్రవరంలో రూ 11 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణాలు, జంక్షన్ల అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. రాజమహేంద్రవరం కంబాలచెరువు ఇన్‌కంట్యాక్స్ కార్యాలయం ఎదురుగా నగరపాలక సంస్థ నిర్వహించిన పాట్‌హోల్ ఫ్రీ సిటీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ,కమిషనర్ రాహుల్‌మీనా హాజరై మాట్లాడారు. నగరంలో 507 పాట్‌హోల్స్‌ను గుర్తించామని వాటిలో ఇప్పటికి 79 పూడ్చామన్నారు. మిగిలిన 428 పాట్‌హోల్ (గుంతలు) పూడ్చే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. కేంద్రప్రభుత్వ సహకారంతో ఎన్ క్యాప్ నిధులు ద్వారా నగరంలో రోడ్లు, జంక్షన్లు అభివృద్ధి చేస్తామన్నారు. నగరంలో అనాలోచింతంగా గత పాలకులు చేపట్టిన కంబాలచెరువు ఆయకార్ భవన్ ఎదురుగా ఉన్న ఫౌంటైన్లు, సీతంపేట వాటర్ ట్యాంక్‌ల వద్ద ఫౌంటైన్ తొలగిస్తామన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఆయా జంక్షన్లు అభివృద్ధి చేస్తామన్నారు. కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ నగరంలో గుంతలన్నీ పూడ్చి ప్రజలుకు వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అనుశ్రీ సత్యనారాయణ, కాశీ నవీన్‌కుమార్, మజ్జి రాంబాబు, వైశ్రీను, దాస్యం ప్రసాద్, బాబి, నాగమణి పాల్గొన్నారు.

దిగజారుడు రాజకీయాలు మానుకోండి

మాజీ ఎంపీ భరత్‌కు ఎమ్మెల్యే సూచన

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు4(ఆంధ్రజ్యోతి): ప్రజలు మిమ్మల్ని తిరస్కరిస్తే దానిని తట్టుకోలేక మీ ఉనికిని కాపాడుకోవడం కోసం ఎదుటి వారిపై బురదజల్లేందుకు మరీ ఇంతలా రాజకీయాలను దిగజార్చేస్తారా అని వైసీపీ మాజీ ఎంపీ భరత్ రామ్ తీరుపై రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మండిపడ్డారు. రాజమహేంద్రవరంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కల్పిత వీడియోలు, ఆడియోలు తీసుకువచ్చి రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఇటువంటి రాజకీయాలు చేస్తేనే 2024లో ప్రజలు దెబ్బకొట్టారని ఇదే మళ్లీ 2029లో వైసీపీకి చావుదెబ్బ అవుతుందన్నారు. రాజమహేంద్రవరంలో 42 డివిజన్లలో తమ పార్టీ జెండాలు మోసే కార్యకర్తలు తనకు ఎప్పుడు అండగా ఉంటారన్నారు. నీ బలమేమిటో ఏ వార్డుకు వస్తావో భరత్ రామ్ నువ్వు చెబితే తేల్చుకుందామని సవాల్ చేశారు.



జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా సత్యనారాయణ బాధ్యతలు

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనాసుపత్రి (జీజీహెచ్) సూపరింటెండెంట్‌గా నియమితులైన జనరల్ మెడిసిన్ హెచ్‌వోడీ డాక్టర్ పీవీవీ సత్యనారాయణ మంగళవారం తన ఛాంబర్‌లో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆయన కలెక్టర్ కీర్తి చేకూరి, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.డాక్టర్ పీవీవీ సత్యనారాయణను జీజీహెచ్‌లోని హెచ్‌వోడీలు, వైద్యులు, గైనిక్, నర్సింగ్ స్టాఫ్, కార్యాలయ ఉద్యో గులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

10 నుంచి లెప్రసీ సర్వే

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా ఈ నెల 10వ తేదీ నుంచి ప్రారంభమయ్యే లెప్రసీ సర్వేను విజయవంతం చేయాలని జిల్లా టీబీ, లెప్రసీ నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎన్.వసుంధర అన్నారు.లాలాచెరువు పరిధిలోని హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ - 1లో మంగళవారం బి-పాల్ ఎంటీబీ కేసుకు సంబంధించిన హోం విజిట్ నిర్వహించారు. పేషెంట్లకు అందుతున్న చికిత్స వివరాలపై ఆరా తీశారు. టీబీ సాధి యాప్‌ను క్షేత్రస్థాయిలో ఉపయోగించాలని సూచిం చారు.

మైనార్టీలకు ఉచిత శిక్షణ

రాజమహేంద్రవరం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఎస్ఐ, కానిస్టేబుల్, ఏపీ టెట్,డీఎస్సీ తదితర పోటీ పరీక్షలకు హాజరయ్యే మైనార్టీ అభ్యర్థులకు 'ది సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డవలప్‌మెంట్ ఆఫ్ మైనార్టీస్(సీఈడీఎం)' ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు.ఈ మేరకు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహక సంచాలకులు ఎం.సునీల్ కుమార్ తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ ద్వారా శిక్షణ పొందవచ్చన్నారు. వివరాలకు విజ యవాడలోని సీఈడీఎం కార్యాలయం ఫోన్ 08662970567లో సంప్రందించాలన్నారు.



కలెక్టర్‌కు ఫిర్యాదు అందజేస్తున్న ఎమ్మెల్యే

భీమోలు భూవ్యవహారంపై కలెక్టర్‌కు ఎమ్మెల్యే ఫిర్యాదు

గోపాలపురం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : భీమోలు రెవెన్యూ పరిధిలో ఉన్న భూములపై సమగ్ర విచారణ చేపట్టి అవకతవకలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు కోరారు. ఈ మేరకు పలు అంశాలతో కూడిన ఫిర్యాదు పత్రాన్ని కలెక్టర్ కీర్తి చేకూరికి మంగళవారం అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో భీమోలు భూముల వ్యవహారంలో కోట్లాది రూపాయలు చేతులు మారాయన్నారు. ఈ ప్రాంతానికి సంబంధం లేని వ్యక్తులు తెర వెనుక నుంచి ఈ వ్యవహారం మొత్తం నడిపించారని దీనిపై సమగ్ర విచారణ చేపట్టి క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. గ్రామంలో అన్నదమ్ముల్లా బతుకుతున్న గ్రామస్తుల మధ్య తమ స్వార్థం కోసం అంతర్గత శక్తులు వివాదాలు సృష్టించి దండుకున్న సొమ్ములతో విలాసవంతంగా జీవిస్తున్నారన్నారు. ఈ వ్యవహారంలో ఉన్నది ఎంతటివారైనా వదిలిపెట్టేదేలేదన్నారు.

యూరియా కొరత రానివ్వం

ప్రస్తుతం 6,958 మెట్రిక్ టన్నుల నిల్వలు - కలెక్టర్ కీర్తి చేకూరి

రాజమహేంద్రవరం రూరల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : రానున్న రబీ సీజన్‌లో యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టామని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. కలెక్టరేట్‌లో మంగళవారం సాయంత్రం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా క్షేత్రస్థాయి అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తుగా సరిపడా యూరియా నిల్వలు కల్పించామని చెప్పారు. గత మూడేళ్ల రబీ సీజన్‌లో వినియోగించిన ఎరువుల సగటును పరిగణనలోకి తీసుకుని ఈ సీజన్‌కు తగినంత యూరియా అందుబాటులో ఉంచామన్నారు. ప్రస్తుతం జిల్లాలో 6,958 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందన్నారు. రబీ సీజన్‌లో 1,10,353 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా ప్రస్తుతానికి 22,202 మెట్రిక్ టన్నుల ఎరువులు నిల్వలు ఉన్నాయన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న దేవాలయాలు, మసీదులు, చర్చిలు ఇతర ప్రధాన ఆధ్యాత్మిక ప్రదేశాల వద్ద క్రౌడ్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆధ్యాత్మిక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటి లింక్‌ను పోలీస్, రెవెన్యూ అధికారులు పర్యవేక్షించాలన్నారు.

యువతలో నైపుణ్యాభివృద్ధికి కృషి

రాజమహేంద్రవరం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని యువతకు నైపుణ్యాభివృద్ధి పెంపొందించే దిశగా కృషి జరుగుతోందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. కలెక్టర్‌ని సదర్లాండ్ గ్లోబల్ సర్వీసెస్ కంపెనీ ఇండియా క్యాంపస్ హెడ్ మెర్లిన్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాజమహేంద్రవరంలో శిక్షణ కేంద్రాలు, డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు 60 రోజుల పాటు శిక్షణ తదితర అంశాలపై చర్చించారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్‌తో పాటు ఏడాదికి రూ.2.5 లక్షల నుంచి రూ.3.5లక్షల వేత నంతో అదే సంస్థలో ఉద్యోగం లభిస్తుందన్నారు. 3 శిక్షణ కేంద్రాలు, ఒక ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా నగరాన్ని ట్రైనింగ్ హబ్‌గా అభివృద్ధి చేస్తామన్నారు.

ఓట్ల తప్పుల సవరణకు బుక్ ఎ కాల్ విత్ బీఎల్‌వో

ఓటర్లు తమ ఓటరు కార్డు, చిరునామా మార్పులు, సవరణలు, నమోదు, బదిలీ తది తర అంశాల పరిష్కారం, ఫిర్యాదులకు బూత్ లెవెల్ అధికారితో నేరుగా మాట్లాడ డానికి 'బుక్ ఏ కాల్ విత్ బీఎల్‌వో' అనే సదుపాయం అందుబాటులోకి వచ్చిందని కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. జాతీయ ఫిర్యాదుల సేవా పోర్టల్ కింద పని చేసే ఒక సమగ్ర ఆన్‌లైన్ ప్లాట్‌ఫాం అని తెలిపారు. ఈసీఐ వెబ్‌సైటు లేదా ఓటరు సర్వీసు పోర్ట ల్‌లో బుక్ ఎ కాల్ విత్ బీఎల్‌వో ఆప్షన్ ఎంచుకొని తమ అభ్యర్థన/ ఫిర్యాదును నమోదు చేస్తే 48 గంటల్లోగా సంబంధిత బీఎల్‌వో చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఈ సేవ లను ఓటర్లు ఉపయోగించుకోవాలని కోరారు.

నేడు అన్నవరంలో సత్యదేవుడి గిరి ప్రదక్షిణ

ప్రియుడి హత్య.. మహిళ అరెస్టు

హత్య కేసుగా నమోదు

7





నూతన విద్యుత్ సర్వీసుల జారీకి తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఈపీడీసీఎల్) సరికొత్త విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. పారదర్శకత పెంచి వినియోగదారులకు సత్వర సేవలందించేందుకు ఏపీఈఆర్సీ నియమావళికి అనుగుణంగా విద్యుత్ సర్వీసు జారీలో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వేగంగా, సులభంగా పొందాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 'ఈజ్ ఆఫ్ లివింగ్' కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తున్నారు.

ఇకపై క్షణాల్లో...

- సులభంగా, వేగంగా విద్యుత్ కనెక్షన్ మంజూరు
- కొత్త విధానానికి శ్రీకారం చుట్టిన ఈపీడీసీఎల్
- దరఖాస్తు సమయంలోనే స్థిర చార్జీల నిర్ణయం
- రాష్ట్రంలోనే తొలిసారిగా అమలు

(సామర్లకోట-ఆంధ్రజ్యోతి)

విద్యుత్ సర్వీసుల జారీ ప్రక్రియను సులభతరం చేయడం, చార్జీల అమలులో పారదర్శకత తీసుకురావడమే లక్ష్యంగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ జారీ చేసిన నిబంధనలు-2020కు అనుగుణంగా ఏపీఈఆర్సీ-2013 నాటి విధానాల్లో అవసరమైన సవరణలు చేసింది. కొత్త విద్యుత్ సర్వీసు జారీకి ఇప్పటివరకు దరఖాస్తు స్వీకరించిన తర్వాత స్థల పరిశీలన చేసి ఎంత వ్యయం అవుతుందో అంచనా వేసేవారు. దానిపై సర్వీసు లైన్ చార్జీలు, డెవలప్‌మెంట్ చార్జీలు వసూలు చేసేవారు. తనిఖీకి వచ్చిన అధికారి విచక్షణపై ఈ ప్రక్రియ మొత్తం ఆధారపడి ఉండేది. అందుకు కొంత సమయం పట్టేది. ఇప్పుడు కొత్త విధానంలో ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్లు, అంచనాల తయారీ లేకుండా వేగవంతమైన సేవలతో సర్వీసు చార్జీలపై వినియోగదారులు ముందుగానే స్పష్టమైన అవగాహన పొందుతారు.

150 కిలోవాట్ల వరకు ఉన్న కనెక్షన్‌కు స్థిర (ఫిక్స్‌డ్) చార్జీ ఉంటుంది. ఒక కిలోమీటరు పరిధిలో ఇప్పటికే విద్యుదీకరణ పూర్తయిన ప్రాంతాల్లో 150 కిలోవాట్ల వరకు లోటెన్షన్, హైటెన్షన్ కనెక్షన్లలో, 75 కిలోవాట్లకు పైగా 150 కిలోవాట్ల వరకు కోరే వినియోగదారులు ఈ చార్జీలకు అర్హులవుతారు. అయితే ఒక కిలో మీటరు దూరానికి మించి ఉన్న ప్రాంతాలు, కొత్త లే-ఔట్ల విద్యుదీకరణ, వ్యవసాయ, అనుబంధ కనెక్షన్లు, అండర్‌గ్రౌండ్ కేబులింగ్ అవసరమయ్యే సందర్భాల్లో ఈ చార్జీలు వర్తించవు. దరఖాస్తు రుసుము, సెక్యూరిటీ డిపాజిట్ తదితర రుసుములు ప్రస్తుత నియమావళి ప్రకారం కొనసాగుతాయి.

పాత విధానంలో ఇలా...

ఇది వరకు కొత్త విద్యుత్ సర్వీసుల జారీకి దరఖాస్తు చేసిన తర్వాత సైట్ ఇనస్పెక్షన్, ఎస్టిమేట్ తయారీ వంటి ప్రక్రియల ద్వారా కనెక్షన్ చార్జీలను నిర్ణయించేవారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు వినియోగదారుడికి ఎంత మొత్తం చెల్లించాలి అనేది స్పష్టంగా తెలిసేది కాదు. ఎస్టిమేట్‌పై ఆధారపడి సర్వీసు లైన్ చార్జీలు, డెవలప్‌మెంట్ చార్జీలు వసూలు చేసేవారు. ఈ ప్రక్రియలో దూరం, ప్రాంతం, లోడ్ వంటి అంశాలపై చార్జీలు మారుతూ ఉండేవి.

కొత్తగా అమలులోకి వచ్చిన విధానంలో 150 కిలోవాట్ల వరకు ఉన్న అన్ని కొత్త కనెక్షన్లకు అదనపు లోడ్‌లకు కేటగిరీ ఆధారంగా స్థిర చార్జీలు నిర్ణయించారు. ఇప్పుడు సైట్ ఇనస్పెక్షన్ లేదా ఎస్టిమేట్ అవసరం లేకుండా దరఖాస్తు సమయంలోనే వినియోగదారుడు చెల్లించాల్సిన మొత్తం స్పష్టంగా తెలుస్తుంది. తద్వారా సర్వీసు జారీ ప్రక్రియ వేగవంతమవుతుంది. డెవలప్‌మెంట్ చార్జీ, సర్వీస్‌లైన్ చార్జీ కలిపి స్థిర చార్జీ నిర్ణయించడంతో ఎటువంటి అదనపు చార్జీ వసూలు చేయట్లేదు. ఒక కిలోమీటరు పరిధిలో ఉన్న వినియోగదారులందరికీ ఒకే రకమైన చార్జీలు వర్తిస్తాయి. 20 నుంచి 150 కిలోవాట్ల వరకు రూ.12,600 చొప్పున, హెచ్‌టీ 75-150 కిలోవాట్ల వరకు రూ.4,400 వసూలు చేస్తారు.



వినియోగదారులకు వెసులుబాటు

అల్లంరాజు వీఎన్‌డీఎస్ ప్రభాకర్
ఏపీఈపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజనీరు, పెద్దాపురం

కొత్త విద్యుత్ సర్వీసుల జారీ ప్రక్రియను సులభతరం చేయడం ఈ విధానం ప్రధాన ఉద్దేశ్యం. స్థిర చార్జీలను ముందుగానే నిర్ణయించడంతో ఎస్టిమేట్ తయారీలో ఎటువంటి జాప్యం ఉండదు. ఎవరికి ఎంత లోడ్ అవసరం అవుతుందో లెక్కించుకుని ఆ మేరకు విద్యుత్ కనెక్షన్‌కు చార్జీలు చెల్లించాలి. పారదర్శకతతో పాటు వేగవంతంగా సేవలందుతాయి. విద్యుత్ వినియోగదారులు సమయాన్ని వృథా చేసుకోకుండా కనెక్షన్ పొందవచ్చు.

మహిమాన్విత క్షేత్రం
కుండలేశ్వరం

- వృద్ధ గౌతమి నదీ తీరాన కొలువైన కుండలేశ్వరుడు
- గౌతమ ముని ప్రతిష్ఠించినట్టు పురాణాల్లో ప్రస్తావన
- క్షేత్ర మహత్యాన్ని చాటిచెప్పిన ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు
- ఇటీవలి కాలంలో ఆలయానికి పెరిగిన భక్తుల తాకిడి


విశేష అలంకరణలో కుండలేశ్వర స్వామి

(కాట్రేనికోన-ఆంధ్రజ్యోతి)

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలంలో వృద్ధ గౌతమి నదీ తీరాన కుండలేశ్వరుడు కొలువై ఉన్న మహిమాన్విత క్షేత్రం కుండలేశ్వరం. 15వ శతాబ్దంలో మహాకవి శ్రీనాథుడు ఈ క్షేత్ర ప్రాశస్త్యాన్ని వివరించాడు. విరూపాక్షుడే కుండలేశ్వరుడని కాశీ ఖండములోను, 'కోటిపల్లి శుకోమలాంధ్రులకు మ్రొక్కి కుండలాముఖ తీర్థంబు గురించి గౌతమి, గంగ లవణాబ్ధిగౌగలించె' అని భీమఖండంలోను వర్ణించారు. బ్రహ్మాండ పురాణంలో వ్యాస మహర్షి ఈ క్షేత్రం గురించి వివరించారు. శంకరాచార్యకృతమైన చంద్రశేఖరాష్టకంలో కుండలేశ్వరుని మార్కండేయుడు ధ్యానించినట్టు శ్లోకాలున్నాయి.

- పురాణాల్లో కుండలేశ్వర పుణ్య క్షేత్ర ప్రస్తావన ఉంది.
- కుండలం ఆకారంలోని శివలింగాన్ని గౌతమ ముని ఇక్కడ ప్రతిష్ఠించినట్టు చెప్తారు.
- ఈ క్షేత్ర నదీగర్భం కుండల తీర్థంగా ప్రసిద్ధిగాంచింది.
- అర్ధరాత్రి వేళ ఇక్కడ ఓంకార నాదాలు వినిపిస్తాయని స్థానికులు చెప్తున్నారు.
- ఆలయ గోపురంలో 23 శివలీలల విగ్రహ మూర్తులు ఉండడం విశేషం.
- కార్తీక మాసం, మహా శివరాత్రి పర్వదినాలే కాకుండా మిగిలిన రోజుల్లో కూడా భక్తులు గణనీయంగా రావడం విశేషం. టూరిస్టు వాహనాలు సైతం క్యూ కడుతున్నాయి. దీంతో ఆలయంలో భక్తుల కోసం పలు చర్యలు చేపట్టారు. కార్తీక మాసంలో నిత్యాన్నదానం కొనసాగుతోంది.



కుండలేశ్వర క్షేత్రం దర్శనం అనంతరమే కాశీ రావాలని పండితులు తనతో చెప్పినట్టు ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు తన కాశీయాత్ర అనుభవాలను కుండలేశ్వరంలో వివరించారు. ఆయన తన ప్రవచనాల్లో కుండలేశ్వర క్షేత్రం గురించి స్థానికులకు తెలియని ఎన్నో అంశాలను ప్రస్తావించారు. తాము తరచూ కుండలేశ్వరం వచ్చి గౌతమి నదిలో స్నానమాచరించి కుండలేశ్వరుని దర్శించుకుంటామని అక్కడ పలువురు మహా పండితులు తనకు వివరించినట్టు చాగంటి తన మనసులోని మాటను భక్తులతోపంచుకున్నారు. అంతే కాదు ఆయన సొంత నిధులతో కుండలేశ్వరంలో పలు నిర్మాణాలు చేపట్టారు. దీంతో ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల భక్తులు వేలాదిగా తరలి వస్తున్నారు.

- భక్తుల తాకిడి పెరగడంతో దేవదాయ శాఖ అధికారులు ఈ ఆలయంపై దృష్టి సారించారు. ఉప కమిషనరు, ఈఈ, డీఈఈ, స్థపతి, జిల్లా అధికారులు కుండలేశ్వర క్షేత్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించారు.


ఆలయ గోపురంపై శివలీలలు చాటే విగ్రహాలు


రజత జటాఝూట అలంకరణలో కుండలేశ్వరస్వామి


కుండలేశ్వరంలోని పుష్కర ఘాట్

జొన్నాడ ఫ్లైఓవర్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

- కొత్త కాంట్రాక్టర్‌కు పనులు
- ముందుగా అధ్వానంగా ఉన్న సర్వీసు రోడ్లు నిర్మాణం
- కాంట్రాక్టర్‌తో చర్చించిన కొత్తపేట ఆర్డీవో శ్రీకర్

ఆలమూరు, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): ఏడాదిన్నరగా నిలిచిపోయిన జొన్నాడ ఫ్లైఓవర్ పనులకు ఎట్టకేలకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. పాత కాంట్రాక్టును రద్దు చేసి కొత్త కాంట్రాక్టర్‌ను నియమించడంతో మంగళవారం పనులకు శ్రీకారం చుట్టారు. వారం రోజుల వ్యవధిలో ముందుగా అధ్వానంగా ఉన్న సర్వీసు రోడ్లను నిర్మించనున్నారు. దాదాపు మూడేళ్ల క్రితం నిర్మాణానికి జొన్నాడ, రాజమహేంద్రవరంలలో ఫ్లైఓవర్లు నిర్మించడానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపన చేశారు. అయితే 2024 ఏప్రిల్ నాటికి రాజమహేంద్రవరం పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్ జొన్నాడ ఫ్లైఓవర్ పనులు మాత్రం నత్తనడకగా సాగించారు. అయితే 2024 సాధారణ ఎన్నికల అనంతరం పనులు పూర్తిగా నిలుపుదల చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్‌తోపాటు పలువురు అధికారులు రివ్యూ చేసినప్పటికీ ఈ వారంలో మొదలు పెడతామని మభ్యపెట్టారు. సెప్టెంబరు నెలలో రాష్ట్రస్థాయిలో జరిగిన కలెక్టర్ల సమావేశంలో కోనసీమ కలెక్టర్ మహేష్‌కుమార్, అంతకు ముందుగానే ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తక్షణం పాత కాంట్రాక్ట్‌ను రద్దు చేసి కొత్తగా టెండర్లు పిలవాలని సూచించారు. ఈ మేరకు కొత్తగా కాంట్రాక్టు ఖరారు చేశారు.

కాంట్రాక్టర్‌కు పనుల అప్పగింత

కొత్తగా నిర్మాణ బాధ్యతలు స్వీకరించిన కాంట్రాక్టు ప్రతినిధి సురేష్‌కు మంగళవారం బాధ్యతలు అప్పగించారు. కొత్తపేట ఆర్డీవో శ్రీకర్, ఆలమూరు తహశీల్దార్ కేజే ప్రకాష్‌బాబు, ఎంపీడీవో ఎ.రాజు, టీడీపీ నాయకుడు సలాది నాగేశ్వరరావు తదితరులు జొన్నాడ ఫ్లైఓవర్ నిర్మాణ పనులను పరిశీలించి తక్షణం సర్వీసు రోడ్లను బాగు చేయాలని సూచించారు. దాంతో వారం రోజుల వ్యవధిలో నిర్మించనున్నట్టు సురేష్ వివరించారు.


జొన్నాడలో కాంట్రాక్టర్‌తో చర్చిస్తున్న ఆర్డీవో శ్రీకర్

జూన్ నాటికి 5,6 యూనిట్లు సిద్ధం

- సీలేరు కాంప్లెక్స్ సీఈ రాజారావు
- పొల్లూరు జలవిద్యుత్ కేంద్రంలో రూ.510 కోట్లతో పనులు
- వర్షాలతో నిలిచిన వైనం

మోతుగూడెం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): ఎడ తెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో సీలేరు విద్యుత్ కాంప్లెక్స్‌లోని పొల్లూరు జలవిద్యుత్ కేంద్రంలో రూ.510 కోట్లతో నిర్మిస్తున్న 5,6 యూనిట్ల పనుల్లో రెండు నెలలపాటు జాప్యం చోటు చేసుకుంది. జెన్కో సీఎండీ ఆదేశాలతో రెండు యూనిట్ల నిర్మాణం పూర్తయ్యే వరకు రేయింబవళ్లు పనులు చేయనున్నట్టు సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజనీరు రాజారావు తెలిపారు.. ప్రస్తుతం నాలుగు యూనిట్ల ద్వారా 460 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందన్నారు. 5, 6 యూనిట్ల నిర్మాణం పూర్తయితే అదనంగా 230 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చన్నారు. 2026 మార్చి నెలాఖరుకు ఐదో యూనిట్, జూన్ నెలాఖరుకు ఆరో యూనిట్ పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. ఇప్పటికే పెనస్టాక్ పనులు 70 శాతం, పవర్ హౌస్ ఇన్‌సైడ్ సివిల్ పనులు 60శాతం, ఎలక్ట్రికల్, మెకానికల్ పనులు 40 శాతం పూర్తయ్యాయన్నారు. ప్రస్తుతం పవర్ కెనాల్ ద్వారా ఫోర్బ్ జలాశయానికి వచ్చే నీటితో ఆరు యూనిట్లలో పీక్ అవర్స్‌లో రెండు, మూడు గంటలపాటు విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చన్నారు. ఆరు యూనిట్ల ద్వారా నిరంతరం విద్యుదుత్పత్తి చేయాలంటే ప్రస్తుతం ఉన్న పవర్ కెనాల్ పక్కన మరో పైప్లాన్ నిర్మించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం రోజుకు ఏడు నుంచి ఎనిమిది మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి జరుగుతోందన్నారు. బలిమెల జలాశయంలో మన వాటాగా 62.9 టీఎంసీల నీరు, డొంకరాయి జలాశయంలో 12.7 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. రానున్న రోజుల్లో తాగునీటికి, విద్యుదుత్పత్తికి ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు.


పనులను పరిశీలిస్తున్న ఇంజనీరింగ్ అధికారులు

కాకినాడలో ట్రైనింగ్ హబ్‌కు ప్రతిపాదనలు


కలెక్టర్ షాన్‌మోహన్‌తో సదర్లాండ్ గ్లోబల్ సర్వీసెస్ కంపెనీ క్యాంపస్ హెడ్ మెర్లిన్, చిత్రంలో పీడీ లచ్చారావు

కాకినాడ సిటీ, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): సదర్లాండ్ గ్లోబల్ సర్వీసెస్ కంపెనీ(ఇండియా) ద్వారా కాకినాడలో ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి డిగ్రీ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తామని ఆ కంపెనీ క్యాంపస్ హెడ్ మెర్లిన్ మంగళవారం ఆయన కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్‌ను కలిసి తమ ప్రతిపాదనలను వివరించారు. ఈ సందర్భంగా మెర్లిన్ మాట్లాడుతూ తమ కంపెనీ ద్వారా విద్యార్థులు ఇన్నోవేటివ్ ఐడియాలజీ ద్వారా వివిధ ప్రాజెక్టులను తయారు చేయడానికి 60 రోజులు శిక్షణ ఇస్తామన్నారు. అనంతరం సర్టిఫికెట్‌తో పాటు కంపెనీలోనే ఏడాదికి రూ.2.5 లక్షల నుంచి రూ.3.5 లక్షల వరకు జీతంతో ఉద్యోగం కల్పిస్తామన్నారు. మూడు ట్రైనింగ్ సెంటర్లతో పాటు ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి కాకినాడను ట్రైనింగ్ హబ్‌గా తయారుచేయడానికి సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. ఇందుకు కలెక్టర్ షాన్‌మోహన్ సానుకూలంగా స్పందించి శిక్షణకు కావల్సిన సదుపాయాలు కల్పిస్తామన్నారు. శిక్షణ చేపడుతున్న వికాస పీడీ లచ్చారావును అభినందించారు. మేనేజరు పి.శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ వాలీబాల్ పోటీలకు
రోజిలి ఎంపిక



కోరుకొండ, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం గాదాల జడ్పీ హైస్కూల్ ప్లస్ పాఠశాల పదో తరగతి విద్యార్థిని ములగలేటి రోజిలి జాతీయ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్టు హెచ్‌ఎం జేబీఎస్ శ్రీనివాస్ తెలిపారు.ఇటీవల కొవ్వూరులో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 బాలికల విభాగంలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్టు చెప్పారు. ఈ నెల 11నుంచి 14వరకు ఉత్తరప్రదేశ్‌లో జరిగే పోటీలో రోజిలి పాల్గొననుందన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారిణితో పాటు వ్యాయామోపాధ్యాయుడు కేవీ సత్యనారాయణరావులను డీఈవో కె.వాసుదేవరావు,ఎంఈవోలు కుశలవ దొర, సుజాత, స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ కర్రి రమేష్ తదితరులు అభినందించారు.

ఐసీఏఆర్-ఎన్ఐఆర్‌సీఏ శాస్త్రీయ సలహా మండలి సమావేశాలు


మండలి సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

రాజమహేంద్రవరం రూరల్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): స్థానిక వాణిజ్య వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐసీఏఆర్-ఎన్ఐఆర్‌సీఏ) శాస్త్రీయ సలహా మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాలకు వివిధ విశ్వవిద్యాలయాల మాజీ వైస్ చాన్సలర్లు, శాస్త్రవేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వాణిజ్య పంటలైన పొగాకు, మిరప, అశ్వగంధ, ఆముదం పంటల భవిష్యత్ ప్రణాళికల కోసం శాస్త్రీయ సలహాలు,సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తానూ రైతు కుటుంబం నుంచే వచ్చానన్నారు. సుమారు 29ప్రాజెక్టులు బయట మూలాల నుంచే స్పాన్సర్ అయ్యాయని వీటిలో 34శాతం రెవెన్యూ ఇస్తున్నాయని సంస్థ డైరెక్టర్ శేషుమాధవ్‌ను అభినందించారు.దేశంలో పొగాకు విత్తన అవసరాలను ఎన్ఐఆర్‌సీఏ మాత్రమే రైతులకు అందిస్తోందన్నారు.సంస్థ ఇతర వాణిజ్య పంటలను మేళవించి సత్ఫలితాలతో రూపాంతరం చెందడం సంతోషంగా ఉందన్నారు.భవిష్యత్‌లో పొగాకు పంట బ్యాన్ చేసే అవకాశం వుందని అందువల్ల వాణిజ్య పంటల్లో ప్రత్యామ్నాయ సాగు పట్ల పరిశోధనలు చేపట్టాలన్నారు.కె.సరళ, ఎల్‌కే ప్రసాద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలిండియా ఇంటర్ యూనివర్శిటీ రెజ్లింగ్ పోటీలకు
ముగ్గురు పీఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థినులు


విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ఆంజనేయులు

కాకినాడ రూరల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ రెజ్లింగ్ పోటీలకు కాకినాడ పీఆర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. ఆదికవి నన్నయ యూనివర్శిటీలో ఇటీవల నిర్వహించిన యూనివర్శిటీ కాలిజియేట్ రెజ్లింగ్ పోటీల్లో 46 కిలోల విభాగంలో పీఆర్ కాలేజీ బీఎస్సీ విద్యార్థిని ఎం.జాహ్నవి, 59 కిలోల విభాగంలో బీఎస్సీ ఫస్టియర్ విద్యార్థిని ఎస్ఏ ప్రణతి, 76 కిలోల విభాగంలో పి.తనిష్క బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు. ఈ ముగ్గురు ఇంటర్ యూనివర్సిటీ రెజ్లింగ్ టీమ్‌లో స్థానం సాధించారని, ఈ నెల 27 నుంచి రాజస్థాన్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపాల్ కందుల ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులతోపాటు ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జి ఎస్‌వీవీఎల్‌జీ వర్మ, డీవీ రమణ, కె.దుర్గారావు, శ్రీనులను ప్రత్యేకంగా అభినందించారు.

సహకార చట్టం మేరకు సొసైటీల్లో తనిఖీలు

- డీసీసీబీ చైర్మన్ రామస్వామి


సూపర్‌వైజర్ల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న రామస్వామి

కాకినాడ రూరల్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): సహకార సంఘాల చట్టం ప్రకారం సొసైటీల్లో తనిఖీలు చేయాలని రైతులకు ప్రతీ రుణాన్ని అందేటట్టు చూడాల్సిన బాధ్యత డీసీసీబీ సూపర్‌వైజర్లకు ఉందని చైర్మన్ తుమ్మల రామస్వామి(బాబు)సూచించారు.కాకినాడ డీసీసీబీ సమావేశ హాల్లో రాష్ట్ర సహకార యూనియన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీసీసీబీ ఉద్యోగులకు త్రైమాసిక తనిఖీలపై మంగళవారం శిక్షణ నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తుమ్మల బాబు మాట్లాడుతూ సొసైటీల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, రికవరీపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఎన్‌పీఏ తగ్గించాలన్నారు. రైతులు, సొసైటీల నుంచి వచ్చే ఫిర్యాదులపై సరైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. సహకార వారోత్సవాల సందర్భంగా 4నెలల పాటు క్షేత్రస్థాయిలోనే ఉండాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ సీఈవో పి.ప్రవీణ్ కుమార్, డీజీఎం శ్రీధర్ చౌదరి, డీఎల్‌సీవో పీబీఎన్ కుమార్, జిల్లా ఇన్‌ఛార్జి సహకార శిక్షణాధికారి ఆదిమూలం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

7న కాకినాడలో జాబ్‌మేళా

కార్పొరేషన్ (కాకినాడ), నవంబరు 4(ఆంధ్రజ్యోతి): నెల్లూరులోని ఇసుజు మోటార్స్ కంపెనీలో పనిచేయడానికి కాకినాడ ఐటీఐలో ఈ నెల 7న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల ప్రధానాధికారి ఎం.వేణుగోపాలవర్మ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఐటీఐ, డిప్లమో, ఏదైనా డిగ్రీ 2022 నుంచి 2025లోపు ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులు. ఆసక్తిగల వారు కాకినాడ ప్రభుత్వ ఐటీఐలో ఉదయం 9నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే జాబ్ మేళాకు హాజరు కావాలని పేర్కొన్నారు.

పారా స్విమింగ్ చాంపియన్‌షిప్‌లో
సచివాలయ ఉద్యోగి విజయం



కార్పొరేషన్ (కాకినాడ), నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ఏలూరులో జరిగిన 7వ ఏపీ పారా స్విమింగ్ చాంపియన్‌షిప్-2025లో కాకినాడ సచివాలయానికి చెందిన ఉద్యోగి లంక నాగేశ్వరరావు ప్రతిభ కనబరిచి రెండు పతకాలు సాధించారు. కాకినాడ డ్రైఫిష్ మార్కెట్ సచివాలయంలో అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్న నాగేశ్వరరావు, ఈ చాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రతిభతో మెడల్స్ సాధించారు. మంగళవారం కార్పొరేషన్ కార్యాలయలంలో ఇన్‌చార్జి కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాసరావులను నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి మెడల్స్‌ను ప్రదర్శించారు.ఈ సందర్భంగా వారు నాగేశ్వరరావును అభినంచారు.

నేడే వేడుక..

- సత్యదేవుడి రాక కోసం ఎదురుచూస్తున్న రత్న, సత్యగిరులు
- స్వామివెంట గిరిప్రదక్షిణలో పాల్గొననున్న రెండు లక్షల మంది భక్తులు
- సుమారు 8.5 కిలోమీటర్ల గిరియాత్ర
- ఉదయం 8 గంటలకు పల్లకీసేవ, మధ్యాహ్నం 2 గంటలకు సత్యరథంతో గిరిప్రదక్షిణ
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తం చేసిన ప్రభుత్వం


గతేడాది గిరిప్రదక్షిణకు విచ్చేసిన అశేష భక్తజనం (ఫైల్‌ఫొటో)

అన్నవరం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): సత్యదేవుడి కోసం రత్నసత్యగిరి కొండలు ఎదురుచూస్తున్నాయి. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే స్వామి వెంట నడిచే భక్తుల గోవిందనామస్మరణలతో పులకరించపోనున్నాయి. ఈ ప్రత్యేక కార్యక్రమాలకు కార్తీక పౌర్ణమి పర్వదినం ముఖ్య వేదిక కానుంది. ఏటా కార్తీకపౌర్ణమి నాడు కాకినాడ జిల్లా అన్నవరంలో గిరిప్రదక్షిణ కార్యక్రమం జరుగుతుంది. బుధవారం కార్తీకపౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని గిరిప్రదక్షిణ కార్యక్రమానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. బుధవారం ఉదయం 8గంటలకు తొలిపావంచా వద్ద నుంచి స్వామివారి పల్లకీలో బాజాభజంత్రీలు, భక్తుల గోవిందనామస్మరణల నడుమ జాతీయరహదారి మీదుగా బెండపూడి పుష్కరకాలువ మీదుగా జరిగే గిరిప్రదక్షిణ యాత్ర సుమారు 8.5 కిలోమీటర్ల మేర సాగనుంది. ఇటీవల కాశీబుగ్గ ప్రమాద ఘటన నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎక్కడా అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగాన్ని దేవదాయశాఖ అధికారులను ఆదేశించింది. దీనిలో భాగంగా ఇప్పటికే కాకినాడ జిల్లా ఎస్పీ గిరిప్రదక్షిణ మార్గాన్ని పరిశీలించారు. దేవదాయ శాఖ ప్రత్యేక అధికారిగా నియమించిన త్రినధరావు అన్నవరం దేవస్థానం ఈవో, చైర్మన్ ఇతర అధికారులతో గిరిప్రదక్షిణ రోడ్డు, అక్కడ భక్తులకు కల్పించేందుకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. సుమారు 2లక్షల మంది భక్తులు విచ్చేస్తారని అంచనాతో దానికణుగుణంగా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు.

12 చోట్ల పళ్లు, మజ్జిగ పంపిణీకి స్టాల్స్

12చోట్ల భక్తులకు పులిహోర, మజ్జిగ, పళ్ల స్టాల్స్‌ను దాతల సహకారంతో పంపిణీ చేయనున్నట్టు అధికారులు వివరించారు. పల్లకీ, సత్యరథం వెంబడి రోప్‌పార్టీతో బందోబస్తు చేపట్టనున్నారు. రథం జాతీయ రహదారిపైకి చేరే సమయంలో అరగంట ముందు భారీవాహనాలను నిలుపుదల చేసి చిన్నవాహనాలకు వన్‌వే ద్వారా మళ్లించాలని నిర్ణయించారు. ఎక్కడికక్కడ సైన బోర్డులు ఏర్పాటుచేయాలని, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ద్వారా భక్తులకు మార్గదర్శక సమాచారం ఇవ్వాలని కాకినాడ ఎస్పీ అధికారులకు సూచించారు.

భారీ బందోబస్తు

ఇన్‌చార్జి ఆర్డీవో మల్లిబాబు మాట్లాడుతూ గిరిప్రదక్షిణకు దేవస్థానం సిబ్బంది కాకుండా 724మంది పోలీసులు, 8 మంది సీఐలు, 16మంది ఎస్‌ఐలు, ఆరుగురు ఎమ్మార్వోలు, 20మంది వీఆర్వోలు భక్తులకు సేవలందిస్తారని తెలిపారు. గిరిప్రదక్షిణకు ప్రత్యేకాధికారిగా నియమించిన త్రినాధరావు దేవస్థానం సిబ్బందితో సమావేశమయ్యారు. ఉదయం, మధ్యాహ్నం గిరిప్రదక్షిణతో పాటుగా సత్యదేవుడి దర్శనానికి విచ్చేసే భక్తుల కోసం ఏర్పాట్లపై చర్చించారు. 1500 వ్రతాల నిర్వహణకు ప్రధానాలయం పక్కనే ఉన్న ప్రాకారం వద్ద అదనపు మండపాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సాయంత్రం పంపా హారతులు, జ్వాలా తోరణం, కార్యక్రమాలన్నీ నిర్దేశించిన సమయానికి జరపాలని వైదిక కమిటీకి సూచించారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్జేసీ, ఈవో, చైర్మన్



సాలీడు... బాగుంది గూడు!

సాలీడులు అందంగా అల్లుకోవడం చూస్తూ ఉంటాం... కాకినాడ జిల్లా ఇంద్రపాలెం- సామర్లకోట రోడ్డులో మంగళవారం తెల్లవారుతుండగా... మంచుకురిసే వేళలో.. సాలీడు అందంగా అల్లుతున్న ఈ దృశ్యాలను ఆంధ్రజ్యోతి కెమెరా క్లిక్ మనిపించిందిలా...



- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, కాకినాడ

పోక్సో కేసులో నిందితుడి అరెస్ట్

కపిలేశ్వరపురం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం అంగర పోలీస్ స్టేషన్ పరిధిలో పోక్సో కేసులో నిందితుడు షేక్ గౌస్ మొహిద్దీన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. రామచంద్రపురం కోర్టుకు తరలించగా రిమాండ్ విధించినట్టు అంగర ఎస్‌ఐ జి.హరీష్‌కుమార్ మంగళవారం తెలిపారు. కపిలేశ్వరపురం మండలం నల్లూరుకి చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన షేక్ గౌస్ మొహిద్దీన్ లైంగిక దాడికి పాల్పడ్డాడన్న ఆరోపణపై వారంరోజుల క్రితం పోక్సో కేసు నమోదైంది. దర్యాప్తులో భాగంగా డీఎస్పీ రఘువీర్ ఆదేశాలతో నిందితుడిని అరెస్ట్ చేసి రామచంద్రపురం కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్ విధించారు.

వ్యక్తి మృతి కేసులో మహిళ అరెస్ట్

రాజమహేంద్రవరం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా రాజ మహేంద్రవరం రైల్వే స్టేషను సమీపంలోని జీఎన్‌ఆర్ లాడ్జిలో ఇటీవల ఓ వ్యక్తి మృతి చెందాడు. ఆ కేసులో మహిళను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు సీఐ శివగణేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. ధవళేశ్వరానికి చెందిన ఉసురుమర్తి ధర్మరాజుకు విశాఖపట్నానికి చెందిన సత్య అనే మహిళతో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ క్రమంలో లాడ్జిలో ధర్మరాజు మృతి చెందాడు. తొలుతగా అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శవపరీక్ష, మృతుడి శరీరంపై గాయాల ఆధారంగా హత్యగా కేసుగా మార్చు చేశారు. ఈ కేసులో నిందితురాలైన సత్యను అరెస్టు చేశామని సీఐ శివగణేశ్ తెలిపారు.

గడ్డి మందు తాగి వ్యక్తి మృతి


శ్రీనివాసరావు (ఫైల్)

అంబాజీపేట, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరం గ్రామానికి చెందిన వ్యాపారి కాసు శ్రీనివాసరావు (60) సోమవారం తన పొలంలో గడ్డి మందు తాగాడు. విషయాన్ని అల్లుడు శ్యామ్‌సుందర్‌కు ఫోన్ వివరించగా బంధువుల సాయంతో అమ లాపురంలోని ఆసుపత్రిలో చేర్పించారు. అయి తే పరిస్థితి విషమించడంతో కాకినాడలోని ఓ ప్రవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ శ్రీనివాసరావు మృతిచెందిన్నట్టు పోలీసులు తెలిపారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్టు హెచ్‌సీ మూర్తి తెలిపారు.

శృంగారవల్లభస్వామి ఆదాయం రూ.37.23 లక్షలు

పెద్దాపురం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం తిరుపతి శృంగారవల్లభ స్వామి ఆలయంలోని హుండీల్లో కానుకులను మంగళవారం లెక్కించారు. 126 రోజులకు ప్రధాన హుండీల ద్వారా రూ.27,76,638, అన్నదాన హుండీ ద్వారా రూ.9,46,670... మొత్తం రూ.37,23,308 ఆదాయం సమకూరిందని ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. దేవదాయ శాఖ జిల్లా అధికారి కె.నాగేశ్వరరావు, కాకినాడ డివిజన్ తనిఖీదారు వి.ఫణికుమార్, దేవస్థానం చైర్‌పర్సన్ మొయిళ్ల సంధ్య, తిరుపతి గ్రామ సర్పంచ్ మొయిళ్ల కృష్ణమూర్తి, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్ల ఎంపిక


అంబాజీపేటలో ఎంపికైన క్రీడాకారులు

అంబాజీపేట, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట జిల్లా పరిషత్ క్రీడా ప్రాంగణంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అండర్-14 బాలుర, అండర్ -17 బాలికల ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్లను ఎంపిక చేశామని ఎస్‌జీఎఫ్ సెక్రటరీ కె.ఈశ్వరరావు తెలిపారు. ఈ పోటీలను జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీంబాషా మంగళవారం పరిశీలించారు. ఆర్ ఎస్ కుమార్, తోట రవి, ముత్యాల కిషోర్ జయరామ్, కుంపట్ల ఆదిలక్ష్మి పర్యవేక్షణలో జరిగిన జట్ల ఎంపికకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, కాకినాడ, రాజమహేంద్రవరం నుంచి 154 మంది బాలురు, 31 బాలికలు పాల్గొన్నారు. వారిలో అండర్-14 బాలుర, అండర్-17 బాలికల క్రికెట్ జట్లను ఎంపిక చేశామన్నారు. వీరు త్వరలో గుంటూరులో జరిగే స్కూల్ గేమ్స్ పోటీలలో పాల్గొంటారని ఈశ్వరరావు తెలిపారు.

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో...

చోటు దక్కించుకున్న కాట్రేనికోన విద్యార్థి


కుషాల్‌కు సర్టిఫికెట్ అందజేస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం రూరల్ నవంబరు 4(ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోని 195 దేశాల పేర్లు, వాటి రాజధానుల వివరాలను కేవలం 2 నిమిషాల 59 సెకన్ల 11 మిల్లీ సెకన్లలో చెప్పి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో విత్తనాల కుషాల్‌నాగవెంకట్ చోటు దక్కించుకున్నట్టు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. కాట్రేనికోన గ్రామానికి చెందిన కుషాల్ కామనగరువు ఢిల్లీ పబ్లిక్ స్కూలులో మూడో తరగతి చదువుతున్నాడు. మంగళవారం కలెక్టరేట్‌లో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్‌ను కలెక్టర్ మహేష్‌కుమార్ కుశాల్‌కు అందజేశారు. జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీంబాషా, జిల్లా సైన్స్ అధికారి జీవీఎస్ సుబ్రహ్మణ్యం, ఢిల్లీ పబ్లిక్ స్కూలు డైరెక్టర్ నంధ్యాల మనువిహార్, కోఆర్డినేటర్ వర్థిని పాల్గొన్నారు.

14న ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా కౌన్సిల్ సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న సత్తిబాబు

ముమ్మిడివరం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఈనెల 14న జరగనున్న ఏఐటీయూసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సత్తిబాబు పిలుపునిచ్చారు. జిల్లా కన్వీనర్ వాసంశెట్టి సత్తిరాజు అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఏఐటీయూసీ కోనసీమ జిల్లా సమావేశంలో సత్తిబాబు ముఖ్య అతిథిగా మాట్లాడారు. కార్మిక సంఘాల రెన్యువల్స్‌ను పూర్తిచేయాలని, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల జిల్లా మహాసభలు నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. కార్మిక సమస్యలపై వారు చర్చించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఉండవల్లి గోపాలరావు, సబ్‌కమిటీ సభ్యుడు రాము పెద్దిరెడ్డి, శీలం వెంకటేష్, యు.వెంకటేష్, బండి సత్యనారాయణ, మోకా శ్రీనివాసరావు, బొలిశెట్టి గౌరీశంకర్, సంపర సుధ, బుంగా కుమార్, వనచర్ల విజయ్‌కుమార్, భవన నిర్మాణ కార్మికసంఘాల సభ్యులున్నారు.

భార్యను కాపురానికి పంపడంలేదని కత్తితో దాడి

తల్లీ, కూతుళ్లకు గాయాలు

ఏలేశ్వరం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): తన భార్యను కాపురానికి పంపడంలేదనే ఆగ్రహం చెందిన ఓ వ్యక్తి తల్లీకూతురిపై కత్తితో దాడి చేశాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం ఎదురుపాక గ్రామానికి చెందిన పెంటకోట హరిబాబుతో కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామానికి చెందిన రామకుర్తి సూరిబాబు అప్పలరాజుల రెండో కుమార్తె దుర్గాదేవిని ఇచ్చి వివాహం చేశారు. పెద్ద కుమార్తె నాగ దుర్గా సాయికి తిరుమాలికి చెందిన మణికంఠ స్వామితో వివాహం జరిగింది. ఏడాది కాలం నుంచి దుర్గాదేవి, హరిబాబు సంసారంలో కలతలు రేగాయి. అప్పటి నుంచి దుర్గాదేవి తన తల్లి ఇంటి వద్దే ఉండిపోతుంది. భార్యకు నచ్చచెప్పి తమతో పంపడంలేదని హరిబాబు ఆగ్రహంతో పించను కోసం తిరుమాలి వచ్చిన అత్త అప్పలరాజుపై దాడి చేశాడు. తప్పని అడ్డుకున్న వదినపై దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటనలో తీవ్రంగాగా యపడిన అప్పలరాజును, స్వల్పంగా గాయపడిన నాగ దుర్గా సాయిని స్థానికులు ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ కేసును ఎస్‌ఐ రామలింగేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ సూర్య అప్పారావు తెలిపారు. హరిబాబును అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు తెలుస్తాయని వెల్లడించారు.



ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న తల్లీ,కూతురు

నమో నారసింహ..

అంతర్వేదిలో వైభవంగా మహాశాంతి హోమం
వేలాదిగా పాల్గొన్న భక్తులు


మహాశాంతి హోమం నిర్వహిస్తున్న అర్చకులు


హోమం కోసం స్వామివారిని తీసుకెళ్తున్న అర్చకులు, అధికారులు

అంతర్వేది, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): కోరిన కోర్కెలు తీర్చే శ్రీకర శుభకర ప్రణవస రూపుడు అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి. ఇటీవల వచ్చిన మొంథా తుఫాన్ నేపథ్యంలో రాజోలు నియోజకవర్గాన్ని, అంతర్వేది పరిసర ప్రాంతాలను కాపాడిన సందర్భంగా అంతర్వేదిలో మంగళ వారం మహాశాంతి హోమం వైభవంగా నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామికి భక్తి శ్రద్ధలతో రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, కూటమి శ్రేణుల నేతృత్వంలో హోమాన్ని చేపట్టారు. అశేష భక్తజన సంద్రంతో పుణ్యక్షేత్రం కిటకిటలాడింది. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు, అయ్యప్పస్వాములు, భవానీ మాలధరించిన భక్తులు, క్షేత్రానికి ఆనుకుని ఉన్న గ్రామాల ప్రజలు కాలినడకన పుణ్యక్షేత్రానికి చేరుకుని స్వామివారికి పాదాభివందనాలు చేస్తూ మొక్కారు. తొలుత స్వామిని అర్చకులు, ఆలయ అధికారులు శాస్త్రోక్తంగా ప్రధాన గోపురం ఎదురుగా ఉన్న కల్యాణ మండపంలో ప్రత్యేక సింహాసనంపై ఆశీనులుచేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్చారణల నడుమ అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక హోమశాలలో శాంతి హోమాన్ని నిర్వహించి నృసింహ, గోవింద నామస్మరణల మధ్య మహాశాంతి హోమం, పూర్ణాహుతి వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, ఆలయ ఫౌండర్, ఫ్యామిలీ మెంబర్, చైర్మన్ కలిదిండి కుమారరామగోపాలరాజాబహుదూర్, ఆలయ ప్రధానార్చకుడు పాణింగపల్లి శ్రీనివాసకిరణ్ పూర్ణాహుతిలో పూజా ద్రవ్యాలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. తూర్పు, పశ్చిమ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు మహాశాంతిహోమాన్ని తిలకించారు. పూజా ద్రవ్యాలు హోమ గుండంలో వేసి స్వామిని దర్శించుకున్నారు. ఇంతటి మహోన్నతమైన కార్యక్రమం కార్తీకమాసంలో చేపట్టడంతో హర్షం వ్యక్తం చేసి నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఏసీ ఎంకేటీఎన్వీ ప్రసాద్, గుండుబోగుల పెద్దకాపు, గెడ్డం మహాలక్ష్మీప్రసాద్, కేతా వెంకటలక్ష్మి, ఆకన బాబ్జినాయుడు, పినిశెట్టి బుజ్జి, మాలే శ్రీనివాసనగేష్, గుబ్బల ఫణికుమార్, దిరిశాల బాలాజీ, ముప్పర్తి నాని, బైరా నాగరాజు, పోతురాజు కృష్ణ, తిరుమాని ఆచార్యులు, సర్పంచ్‌లు కొండా జాన్‌బాబు, పోతురాజు కిశోర్, ఒడుగు శ్రీను, ఎంపీటీసీలు చొప్పల బాబూరావు, బైరా నాగరాజు, దాసరి వాసు, పిండి సత్యనారాయణ, వనమాలి మూలాస్వామి పాల్గొన్నారు.

స్టడీ రూంలో విద్యార్థి ఆత్మహత్య!

తునిలో కలకలం రేపిన సంఘటన


కార్తీక (ఫైల్)

తుని రూరల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని పట్టణంలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థి మృతి చెందడం కలకలం రేపింది. తునిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో తుని మండలం లోవ కొత్తూరు పంచాయతీ సీతయ్యపేట గ్రామానికి చెందిన కొండ్రు కార్తీక్ (15) సోమవారం రాత్రి స్కూల్ మేడ ఉన్న స్టడీ రూంలో ఉరేసుకుని మృతి చెందాడని విద్యార్థి తల్లిదండ్రులకు యాజమాన్యం సమాచారం అందించారు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా తుని పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. స్కూల్ సిబ్బంది, స్టడీ రూమ్ అబ్జర్వర్‌తో మాట్లాడారు. సోమవారం సాయంత్రం వరకు కార్తీక అందరితోను సరదాగానే గడిపాడని... సాయంత్రం గదిలోనే ఉండిపోయాడని, స్టడీ అవర్‌కు రాలేదని కార్తీక స్నేహితులు, పాఠశాల యాజమాన్యం తెలిపినట్టు పోలీసులు తెలిపారు. ఆ సమయంలో ఏం జరిగిందో అనే దానిపై విచారణ చేపడుతున్నామని, విద్యార్థి మృతిని ఆత్మహత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ గీతారామకృష్ణ పేర్కొన్నారు.

గిరిజన ఆశ్రమ విద్యార్థిని అదృశ్యంపై కేసు


గంగాభాయ్

మారేడుమిల్లి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): అల్లూరి జిల్లా మారేడుమిల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని పల్లాల గంగ భాయ్ పాఠశాలలో అదృశ్యమైంది. ఉపాధ్యాయులు మారేడుమిల్లి సీఐకు టి.గోపి నరేంద్ర ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. గంగాభాయ్ మారేడుమిల్లి మం డలం చావడికోట పంచాయతీ చావడ కోట గ్రామం. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

వివాహిత అనుమానాస్పద మృతి

పరారీలో భర్త


దీనా (ఫైల్)

యానాం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): యానాం బల్లవారివీధిలో వివాహిత అనుమానాస్పదంగా మృతిచెందింది. కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం గుత్తెనదివికి చెందిన పెమ్మడి దీనా (26), భర్త నానీ గత 4 నెలలుగా బల్లవారివీధిలో అద్దెకుంటున్నారు. కొంతకాలంగా వారి మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీనా ఇంట్లో టైలరింగ్ చేస్తుండగా భర్త నానీ పెయింటర్‌గా ఉన్నాడు. రోజూ ఉదయం ఇంటి మంచినీటి కుళాయి దీనా ఆన్ చేసేది. మంగళవారం ఉదయం6.30గంటలకు మంచినీటి మోటార్ వేయకపోవడంతో ఇంటి యాజమాని పనిమనిషినితో దీనాను నిద్ర లేపమని చెప్పింది. పనిమనిషి దీనా ఇంటి తలుపులు తోయగా దీనా రక్తపు మడుగులతో పడిపోయి ఉంది. పక్కనే దీన కుమార్తె పడుకుని ఉంది. వెంటనే సమీప రాజీవ్‌నగర్‌లో ఉంటున్న దీనా తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే మృతిచెందిదని వైద్యులు ధ్రువీకరించారు. సంఘటనా స్థలాన్ని యానాం ఎస్పీ వరదరాజన్ పరిశీలించారు. ఎస్‌ఐ పూనిత్‌రాజా, కట్టాసుబ్బరాజు, క్లూస్‌టీంతో సంఘటనకు గల కారణాలను సేకరిస్తున్నారు. దీనాకు కుమార్తె 1వతరగతి చదువుతోంది. దీనా భర్త పరారీలో ఉన్నాడు. ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రి మార్చురీలో ఉంచారు. మృతికి కారణాలు తెలియాల్సి ఉంది. అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేశారు.

పింఛన్‌కు వచ్చి ప్రమాదవశాత్తు కాలువలో పడి...

దివ్యాంగుడి మృతి

ప్రత్తిపాడు, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): పింఛన్ కోసం వచ్చి దివ్యాంగుడు మిగత జీవుడుగా మారాడు. ప్రత్తిపాడు పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం... కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామానికి చెందిన దివ్యాంగుడు బుద్ధారపు శ్రీను (33) హైదరాబాద్‌లోని ప్రైవేట్ కంపెనీ వద్ద సెక్యూరిటీగా పనిచేస్తున్నాడు. ప్రతి నెలా వచ్చే తన దివ్యాంగ పింఛను కోసం పెద్దిపాలెం వస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 1న పెద్దిపాలెం వచ్చి పింఛను అందుకున్నాడు. అనంతరం బంధువుల ఇంటి వద్ద ఉండి స్థానిక ఏలేరు ఎడమ కాలువ వద్దకు సోమవారం బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో పడి మునిగిపోయాడు. మంగళవారం ఉదయం మృతదేహం తేలడంతో స్థానికులు ప్రత్తిపాడు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ లక్ష్మీకాంతం మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైక్‌ను ఢీకొన్న ఆటో.. పెయింటర్ మృతి

మరొకరికి తీవ్రగాయాలు
మండపేట మండలం ద్వారపూడి శివారులో ఘటన


మరణించిన సూరిబాబు

మండపేట, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం ద్వారపూడి శివారు వేములపల్లి కాలనీ వద్ద మంగళవారం ఆటో బైక్‌ను ఢీ కొన్న ఘటనలో వ్యక్తి అక్కడికక్కడే మరణించగా మరో వ్యక్తి తీవ్రగాయాల పాలయ్యాడు. మండపేట రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... మండపేట మండలం ఇప్పనపాడుకు చెందిన ఇందల దుర్గా సూరిబాబు (28) భవనాలకు పెయింటింగ్‌లు వేస్తుంటాడు. రాజానగరం మండలంలో నివాసం ఉంటున్నాడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మంగళవారం ఇంటి నుంచి తన పల్సర్ బైక్‌పై సహచరుడు రాజుతో కలిసి పెయింటింగ్ పని నిమిత్తం బయలుదేరాడు. ఇప్పనపాడు వస్తుండగా ద్వారపూడి పంచాయతీ పరిధిలో గల వేములపల్లి కాలనీ శివారు దూకుడు మెట్ట వద్దకు వచ్చేసరికి వేములపల్లి వైపు నుంచి రాజానగరం వైపు వెళ్తున్న ఆటో బైక్‌ను ఢీకొనడంతో బైక్‌పై నుంచి కిందకు పడిపోయిన సూరిబాబు తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మరణించాడు. రాజుకు తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. సూరిబాబు భార్య ఇందల జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మండపేట రూరల్ స్టేషన్ ట్రైనీ ఎస్‌ఐ సోమేంద్ర తెలిపారు. సూరిబాబు మృతదేహాన్ని మండపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అందజేస్తామని పేర్కొన్నారు.

గోదావరిలో దూకిన యువతి


కళ్యాణి (ఫైల్)

యానాం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): యానాం ముఖద్వారం వద్ద గల యానాం-నీలపల్లి వంతెనపై నుంచి మంగళవారం రాత్రి గోదావరిలోకి యువతి దూకింది. పోలీసుల వివరాల మేరకు.. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండల పరిధిలోని జార్జిపేట పంచాయితీ తూర్పుపేటకు చెందిన సిరపు కళ్యాణి(25) తాళ్లరేవులో ఓ కిరాణా కొట్టులో పనిచేస్తుంది. తాళ్లరేవు నుంచి వచ్చిన ఆమె స్థానిక వంతెనపైకి చేరుకుని అక్కడ పర్సు, ఫోన్ వదిలి గోదావరిలోకి దూకింది. దీంతో అక్కడే ఉన్న స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో గాలింపు చర్యలు చేపట్టారు.

రైతుల అభివృద్ధే దేశ అభ్యుదయం


కొత్తతుంగపాడులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల

ఎమ్మెల్యే బత్తుల

దివాన్‌చెరువు, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): రైతుల అభివృద్ధే దేశ అభ్యుదమని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. మండలంలోని కొత్తతుంగపాడు, జి.ఎర్రంపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలును సులభతరం చేయడంతో బాటు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు, సకాలంలో ధాన్యం కొనుగోలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ధాన్యానికి తగిన ధర లభించడంతో బాటు సమయానికి చెల్లింపులు అందేలా చూసేందుకు ఈ కేంద్రాలు ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీ కె.సూర్యరమేష్, తహశీల్దార్ జీఏఎల్ఎస్ దేవి, ఎంపీడీవో జె.ఎ.ఝాన్సీ ఏవోకళ్యాణ్, భూపాలపట్నం సొసైటీ చైర్మన్ మద్దిరెడ్డి బాబులు, శ్రీకృష్ణపట్నం సర్పంచ్ కిమిడి శ్రీరామ్, తోట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గాదరాడలో సుదర్శన హోమం

కోరుకొండ, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ ప్రజల అభివృద్ధి,సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గాదరాడలోని ఓం శివశక్తి పీఠంలో సుదర్శన హోమం, అష్టలక్ష్మి హోమం నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి సమర్పించారు.

జోనల్ ఖోఖో పోటీలకు బాలికల జట్ల ఎంపిక


ఖోఖో బాలికల జట్లకు ఎంపికైన క్రీడాకారులతో వ్యాయామోపాధ్యాయులు

అనపర్తి, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): అనపర్తిలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న రాజమహేంద్రవరం జోన్ క్రీడాకారుల ఎంపికల్లో భాగంగా మంగళవారం అండర్-14,17 ఖోఖో బాలబాలికల జట్లను, అండర్-14 వాలీబాల్ బాలబాలికల జట్ల ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎంపికైన వారంతా ఈనెల 10న కాకినాడలోని డీఎస్‌ఏ గ్రౌండ్స్‌లో జరిగే జిల్లాస్థాయి ఎంపికల పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ జట్ల ఎంపికలకు రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో వివిధ పాఠశాలల నుంచి సుమారు 1100 మంది క్రీడాకారులు, 85 మంది వ్యాయామోపాధ్యాయులు హాజరైనట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యాయామోపాధ్యాయుల సంఘ కార్యదర్శి ఎస్.వీరబాబు, అనపర్తి, బిక్కవోలు మండలాల స్పోర్ట్స్ కోఆర్డినేటర్లు రాఘవరెడ్డి, ధనరాజు పాల్గొన్నారు.

రహదారి భద్రత నియమాలు పాటించాలి

రాజానగరం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): వాహనాలు నడిపే సమయంలో రహదారి భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం ప్రొవైస్ ఛాన్సలర్ కేవీబీ రాజు అన్నారు. జీజీయూ రవాణా విభాగం ఆధ్వర్యంలో ఏచర్ సంస్థ ప్రతినిధుల సమన్వయంతో మంగళవారం కళాశాల బస్సు డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలు పాటించి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం ప్రతి డ్రైవర్ బాధ్యత అన్నారు.ట్రాఫిక్ నియమాలు, వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు సెల్‌ఫోన్‌లో మాట్లాడవద్దన్నారు.కార్యక్రమంలో ప్రొక్యూర్‌మెంట్ ఆఫీసర్ బండి రమేష్‌బాబు, శ్రీనివాసరావు, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

ఎమ్మెల్యే గోరంట్ల


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోరంట్ల

రాజమహేంద్రవరం రూరల్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించి అధికారులు ప్రజలకు అందుబాటులో వుండాలని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయతీల వారీగా గ్రామాల్లో జరుగుతున్న అంశాలపై చర్చించారు. పన్నుల వసూళ్ల వేగవంతం చేయాలన్నారు. గ్రామాల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులను గుర్తించి వాటికి అంచనాలు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సునీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, కార్యదర్శులు శ్రీనివాస్, వెంకట్రావు, కృష్ణ, కాశీవిశ్వనాథ్, రాధాకృష్ణ, శకుంతల, సూర్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, వీరేంద్ర రూప్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

రెజ్లింగ్‌లో ఎస్‌కేఆర్ విద్యార్థినులకు పతకాలు


విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాఘవకుమారి

రాజమహేంద్రవరం కల్చరల్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు రెజ్లింగ్ పోటీల్లో పతకాలు సాధించినట్టు ప్రిన్సిపాల్ పి.రాఘవకుమారి తెలిపారు. మంగళవారం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అంతర్ కళాశాలల రెజ్లింగ్ పోటీల్లో ఆర్‌వై రాణి,(బీఎస్సీ సెకండియర్) సిల్వర్ మెడల్, కె.సత్యశ్రీ(బీఎస్సీ థర్డ్ ఇయర్) బ్రాంజ్ మెడల్, కె.జీవిత (బీఎస్సీ ఫస్టియర్) బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతోపాటు ఫిజికల్ డైరెక్టర్ వై.సుధారాణి, ఎ.నాగులను ప్రిన్సిపాల్ అభినందించారు.

ఎన్నికల విధానంపై అవగాహనకు మాక్ పోలింగ్


మాక్ పోలింగ్‌లో పాల్గొన్న విద్యార్థినులు

అనపర్తి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కల్పించేందుకు పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించి, పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించినట్టు అనపర్తి జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సుజాత అన్నారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థులతో మాక్ పోలింగ్ నిర్వహించారు. దేశ్ సహయోగ్ ఫౌండేషన్, సర్వశిక్ష అభియాన్ సంయుక్తంగా అక్షీజన్ క్లబ్ ఏర్పాటు చేశామన్నారు. మాక్ పోలింగ్ కోసం విద్యార్థులకు ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు రూపొందించామన్నారు. ఈ సందర్భంగా నామినేషన్ల ప్రక్రియ, ప్రచారం, ఓటింగ్, ఓట్ల లెక్కింపు వంటి అంశాలపై విద్యార్థులతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎన్ని కల ప్రక్రియపై వచ్చిన పలు అనుమానాలను ఉపాధ్యాయులు నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్తిరెడ్డి, పట్టాభి, పద్మకుమారి,పద్మావతి, నాయుడు, సురేష్, సతీష్, రాజా, మణికంఠ, స్రవంతి పాల్గొన్నారు.

రంగంపేటలో ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ


రంగంపేటలో అయ్యప్పస్వామి పడిపూజ చేస్తున్న దృశ్యం

రంగంపేట, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): రంగంపేటలోని మణికంఠ క్షేత్రంలో సోమవారం రాత్రి అయ్యప్పస్వామి బిల్వార్చన, పడిపూజ నిర్వహించారు. క్షేత్రం పీఠాధిపతి చొల్లంగి అర్జునరావు ఆధ్వర్యంలో వాసంశెట్టి రామకృష్ణ,పెండ్యాల తరుణ్‌కుమార్, కురుకూరి మణికంఠ సురేష్, చొల్లంగి తులసిమాధవి స్వాములు గణపతి, అయ్యప్ప, కుమారస్వాముల విగ్రహాలకు పూజలు చేశారు.రాజమహేంద్రవరానికి చెందిన లల్లు, అఖిల్, క్షేత్ర అర్చకులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన 500 మంది స్వాములతో లక్ష బిల్వార్చన, పడిపూజ చేపట్టారు. అంతకుముం దు స్వాములు స్థానిక రామాలయం నుంచి అఖండ హారతితో ఊరేగింపు జరిపారు. రాజమహేంద్రవరానికి చెందిన పిచ్చుక సత్యనారాయణ బృందం భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి రాహు, కేతు పూజలు

బిక్కవోలు, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): బిక్కవోలులో శ్రీకుమారసుబ్రహ్మణ్యేశ్వరస్వామికి భక్తులు రాహు, కేతు నివారణ పూజలు చేశారు. కార్తీకమాసం రెండో మంగళవారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామి దర్శనాలకు వచ్చారు. ఈ సందర్భంగా కాల, సర్ప దోష నివారణార్థం పూజలు చేశారు.భక్తులకు ఈవో ఆకెళ్ల భాస్కర్ అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.

ఎకరానికి రూ.17 వేలు

- మొంథాతో నేల కొరిగిన వరి
- కోతలు ప్రారంభించిన రైతులు
- అదనపు భారమంటూ గగ్గోలు


ఇల్లపల్లిలో నేలకొరిగిన వరిని కోస్తున్న కూలీలు

బిక్కవోలు, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): పది రోజుల్లో పంట చేతికి వస్తుందనుకున్న సమయంలో ఈ ఏడాది మొంథా తుపాను వచ్చి తమ కొంప ముంచిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తుపానుకు నేలకొరిగిన వరి కోతలు మండలంలో ప్రారంభమయ్యాయి. గతంలో మిషను కోతకు ఎకరానికి రూ.5 వేలు ఇస్తే మొత్తం ధాన్యం ఒబ్బిడి అయ్యేది. ఈ సారి పొలంలోకి మిషన్లు దిగక పోవడంతో కూలీలతో వరిని కోయించడానికి ఎకరాకు రూ.7 వేలు ఖర్చవుతుందని, దీంతో పాటు కోసిన వరిని పైకి తెచ్చి మాసూళ్లు చేయడానికి మరో రూ.10 వేలు అవుతుందన్నారు. దీంతో తమకు అదనంగా రూ.12 వేలు ఖర్చు అవుతుందన్నారు. స్వర్ణ రకం తొలకరిలో ఎకరాకు 35 బస్తాల దిగుబడి వచ్చేదని అయితే ఈసారి వరి నేల కొరగడంతో 20 బస్తాలే అవుతుందని, దీంతో 15 బస్తాలు నష్టపోవడమే కాకుండా ఖర్చుల రూపంలో అదనంగా ఎకరాకు రూ.12 వేలు నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 15 వేలు ఆయకట్టులో వరి సాగు చేయగా 7931 ఎకరాల్లో వరి నేల కొరిగింది. ప్రభుత్వం తమను ఆదుకుని నష్ట పరిహారం అందించాలని, రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

జిల్లా స్థాయి చెకుముకి పోటీల్లో రాణించాలి


బహుమతులు అందజేస్తున్న ఎంఈవో రామన్నదొర

రాజానగరం ఎంఈవో రామన్నదొర

రాజానగరం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో రాణించాలని మండల విద్యాశాఖాధికారి ఎం.రామన్నదొర ఆకాంక్షించారు.మండల స్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షలు మండల కేంద్రమైన రాజానగరం జడ్పీ హైస్కూల్లో మంగళవారం నిర్వహించారు. ఈ పోటీల్లో పాతతుంగపాడు హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవగా శ్రీకృష్ణపట్నం, రాజానగరం జడ్పీ హైస్కూళ్ల విద్యార్థులు ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఎంఈవో బహుమతి ప్రదానం చేశారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి దయానిధి, చెకుముకి మండల కన్వీనర్ దేవి, ఇన్‌చార్జి హెచ్‌ఎం దేవి, శిరోమణి, శీనుబాబు, కృపావరం, సూర్య సుందర్ తదితరులు పాల్గొన్నారు.

బిక్కవోలు: మండలంలోని పందలపాక ఉన్నత పాఠశాలలో చెకుముకి టాలెంట్ పోటీలు నిర్వహించారు. మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొనగా పందలపాక ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, ఊలపల్లి, మెళ్లూరు ఉన్నత పాఠశాలల విద్యార్థులు ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు జనవిజ్ఞాన వేదిక అందించిన మెడల్స్, ప్రశంసాపత్రాలను హెచ్‌ఎం చిర్ల శ్రీనివాసరెడ్డి, అభివృద్ధి కమిటీ చైర్మన్ కోనాల సత్తిరాజు, జేవీవీ రాష్ట్ర పర్యావరణ కో కన్వీనర్ చిలుకూరి శ్రీనివాసరావు, కన్వీనర్ చింతా భద్రరావు, కో కన్వీనర్ యు.అంజనీకుమార్ అందజేశారు.

కడియం: కడియం హైస్కూల్లో జరిగిన చెకుముకి పోటీలకు మండలంలో పది పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో కడియం ఆదిత్య స్కూల్, ప్రభుత్వ పాఠశాలల్లో వేమగిరి ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం పొంది జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక య్యారు. కార్యక్రమాన్ని జన విజ్ఞాన వేదిక నాయకులు తోరాటి వసంతరావు, బీఎస్‌వీవీ ప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం టి.సత్యనారాయణ, జిల్లా సైన్సు అధికారి జీవీఎస్ఎస్ నెహ్రూ, ఉపాధ్యాయులు రవిశంకర్, ప్రసాద్‌బాబు, సతీష్, లెక్చరర్ బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మండల స్థాయి పోటీల విజేతలకు బహుమతి ప్రదానం


పందలపాక హైస్కూల్లో చెకుముకి పోటీల విజేతలు

సైన్స్ సంబరాల విజేతలకు బహుమతుల ప్రదానం

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రాజమహేంద్రవరం అర్బన్, రూరల్ మండలస్థాయి సైన్స్ సంబరాలు విజేతలకు మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో బహుమతులు అందజేశారు. మండలస్థాయి విజేతలకు ఎంఈవో దిలీప్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం బహుమతులు అందించారు. అర్బన్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో నెహ్రూ నగర్ మున్సిపల్ హైస్కూల్, ప్రైవేట్ పాఠశాలల విభాగంలో గాంధీపురం శ్రీ గౌతమి స్కూల్ మొదటి బహుమతి సాధించాయి. రూరల్ మండల స్థాయిలో శాటిలైట్ సిటీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ బహుమతి గెల్చుకుంది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె.భీమయ్య, ప్రధాన కార్యదర్శి ఎన్.రవిబాబు, కోశాధికారి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

ఎవరీ భాగ్యం?



ఈ ఫొటోలోని మహిళ మానసిక స్థితి బాగోలేదని, వీరభద్రా నగర్ ప్రాంతంలో తిరుగుతోందని స్థానికుల సమాచారంతో వన్‌టౌన్ పోలీస్ స్టేషనుకు తరలించామని సీఐ మురళీ కృష్ణ తెలిపారు. తన పేరు శ్రీభాగ్యం అని మాత్రమే చెబుతోందని, వివరాలు తెలిసిన వారు 9154875160, 9440796574 నెంబర్లకు తెలియజేయాలని ఆయన కోరారు. వారికి ఎలాంటి ఇబ్బందీ ఉండదని పేర్కొన్నారు.

-రాజమహేంద్రవరం(ఆంధ్రజ్యోతి).

ప్రవీణ్‌చౌదరి, భరత్‌లపై చర్యలు తీసుకోవాలి


పేపరుమిల్లు వద్ద ధర్నా చేస్తున్న పరంపర కార్మికులు

ఏపీ పేపరు మిల్లు వద్ద పరంపర కార్మికుల ధర్నా

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు4(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలోని ఆంధ్రప్రదేశ్ పేపరుమిల్లులో పరంపర పేరుతో లక్షలాది రూపాయలు తమ నుంచి దోచుకుని మోసం చేసిన చిట్టూరి ప్రవీణ్‌చౌదరిని, అతనికి పూర్తిగా అండదండలు అందించిన మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మిల్లు కార్మికులు ధర్నా చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక వారిపై త్రీటౌన్‌లో ఫిర్యాదు చేశామని, కాని ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని నిరసన వ్యక్తం చేశారు. సుమారు వంద మంది కార్మికులు మిల్లు గేటు వద్ద ఆందోళన చేశారు.పరంపర పేరుతో మోసం చేసి లక్షలాది రూపాయలు దోచుకున్న వారు దర్జాగా తిరుగుతున్నారని ప్రభుత్వం స్పందించి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఉద్యోగాలిప్పిస్తామని చెప్పి లక్షలాది రూపాయలు తీసుకున్న ప్రవీణ్ చౌదరి విలాసవంతమైన జీవితం గడుపుతున్నారని ఆరోపించారు. అతడికి మాజీ ఎంపీ భరత్‌రామ్ కొమ్ముకాస్తున్నాడన్నారు. కార్మికుడు గణేష్ మాట్లాడుతూ ప్రవీణ్‌చౌదరి చేసిన అన్యాయం కారణంగా 110 మంది కార్మికులు రోడ్డెక్కాల్సి వచ్చిందన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తమ పక్షాన నిలిచి అగ్రిమెంట్, కార్మికుల సంక్షేమం విషయంలోను ప్రత్యేక చొరవ చూపారని దాని వల్లనే అగ్రిమెంట్‌లో న్యాయం చేశారన్నారు. ఉద్యోగాల్పిస్తానని లక్షలు దోచుకున్నవాడిని భరత్ రామ్ దాచిపెట్టాడని పోలీసులు స్పందించి అతని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో త్రీటౌన్ పోలీసులు పేపరుమిల్లు గేటు వద్దకు చేరుకుని కార్మికులతో మాట్లాడారు. చట్టప్రకారం చర్యలు చేపడతామని చెప్పాడంతో ధర్నాను తాత్కాలికంగా విరమించారు.

రాజమహేంద్రవరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దాలి

కమిషనర్ రాహుల్‌మీనా


సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సెంటర్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరాన్ని స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దాలని అధికారులకు నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్‌మీనా సూచించారు. మంగళవారం సాయంత్రం నగరంలోని లూథర్‌గిరి వెనుక ప్రాంతంలో ఉన్న ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది వివరాలు,డంపింగ్ యార్డు నిర్వహణ, వ్యర్థాల శుద్ధి, రీసైక్లింగ్, కంపోస్టింగ్ అమలును పరిశీలించారు. చెత్తసేకరించే వాహనాల రిజిస్టర్‌ను పరిశీలించి వాహనాలు ఎన్ని ట్రిప్పులు తిరుగుతున్నాయో ఆరా తీశారు. రోజుకు సగటున ఎంత చెత్తసేకరణ జరుగుతుందో? తడి, పొడి చెత్త విభజన, వ్యర్థాల నిర్వహణపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంహెచ్‌వో డాక్టర్ వినూత్న, ఈఈ మాధవి, డీఈ సత్యనారాయణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రుద్రాక్ష విశేషార్చన పోస్టర్ ఆవిష్కరణ


రుద్రాక్ష విశేషార్చన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం కల్చరల్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): కోరుకొండ మండలం గాడాల గ్రామంలో మహాలక్ష్మి సమేత చినవెంకటేశ్వర స్వామి పీఠంలో కొలువుదీరిన శ్రీ చక్రవాహిని భద్రకాళి సమేత వీరేశ్వరస్వామికి కార్తీకమాస సందర్భంగా ఈ నెల 16 నుంచి 18వరకు 1,08,999 పంచముఖి రుద్రాక్షలతో విశేషార్చన జరుగుతుందని పీఠాధిపతి శ్రీమాన్ చినవెంకటస్వామిజీ తెలిపారు.ఈ సందర్భంగా దేవిచౌక్‌లోని ఈవెంట్స్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రుద్రాక్ష విశేషార్చన పోస్టర్‌ను శనివారపు ధనరాజు విడుదల చేశారు. పీఠాధిపతి మాట్లాడుతూ శివకేశవులకు కార్తీకమాసం ప్రీతికరమైనదన్నారు. కార్యక్రమంలో టీవీ అప్పారావు, డీడీవీ హైమావతి, వాసంశెట్టి గంగాధరరావు, పూసల బాపిరాజు, మద్ది శ్రీనివాస్‌రెడ్డి, నక్కా రవికుమార్, పూర్ణిమ రాజు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రాజ్యాంగ దినోత్సవానికి సిరిదేవి ఎంపిక



అనపర్తి, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): అమరావతిలో ఈ నెల 26న నిర్వహించే రాజ్యాంగ దినోత్సవానికి అనపర్తిలోని జడ్పీ పాఠశాల విద్యార్థిని టి.సిరిదేవి ఎంపికైనట్టు హెచ్‌ఎం సుజాత తెలిపారు. పాఠశాల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు నిర్వహించిన పోటీల్లో సిరిదేవి విజేతగా నిలచిందని తెలిపారు. 26న అమరావతిలో జరిగే వేడుకల్లో పాల్గొంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిరిదేవిని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎంఈవో నల్లమిల్లి సత్తిరెడ్డి ఉపాధ్యాయులు అభినందించారు.

జేఏ శ్రీనివాసరావుకు ఘన వీడ్కోలు

బిక్కవోలు, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): బిక్కవోలు ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి గత నెల 31న పదవీ విరమణ చేసిన జూనియర్ అసిస్టెంట్ మతల శ్రీనివాసరావుకు మంగళవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు దంపతులను సత్కరించారు. హెచ్‌ఎం రమాదేవి, ఉపాధ్యాయులు జేఎస్. ప్రసాద్, పీడీ ధనరాజు తదితరులు పాల్గొన్నారు.



కేబుల్ ఆపరేటర్ల సంక్షేమానికి కృషి


కార్యక్రమంలో పాల్గొన్న కేబుల్ ఆపరేటర్లు

కడియం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): కేబుల్ ఆపరేటర్ల సంక్షేమానికి సంఘం కృషి చేస్తుందని నాయకులు తెలిపారు.మంగళవారం వేమగిరిలో జిల్లా కేబుల్ ఆపరేటర్ల సంఘ కార్తీక వనసమారాధన జరిగింది. ఈ సందర్భంగా పేచానల్స్, కేబుల్ చానల్స్‌కి ఉన్న వ్యత్యాసాలు, వినియోగదారుల సేవలపై చర్చించారు.ఆపరేటర్ల సమస్యలు,వారి సంక్షేమానికి సంఘం ఎప్పుడు పిలుపునిచ్చినా ఐకమత్యంగా ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో కేబుల్ ఆపరేటర్ల సంఘం రాష్ట్రాధ్యక్షుడు ఎస్.వెంకట్రావు, జిల్లా అధ్యక్షులు కేఆర్ కృష్ణారెడ్డి, డి.గోవిందు, జి.కృష్ణ, ఎం.ప్రసాద్, ఈ.శేఖర్, కె.శ్రీనివాస్, సుధీర్, మండల ఇన్‌చార్జిలు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): వైద్య చికిత్సల కోసం సీఎం సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు మంజూరైన రూ.15 లక్షల చెక్కులను బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు లబ్ధిదారులకు అందజేశారు. ఈమేరకు మంగళవారం ఎమ్మెల్సీ తన కార్యాలయంలో నలుగురు లబ్ధిదారులకు ఈ సహాయం అందించారు. వైద్య చికిత్సల కోసం ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.బీజేపీ నాయకురాలు రేలంగి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

చెడు స్నేహాలకు దూరంగా ఉండాలి

రాజమహేంద్రవరం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): పిల్లలు వ్యవసనాలు, చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ బాగా చదువుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి పేర్కొన్నారు. ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ గృహాన్ని ఆమె మంగళవారం సందర్శించి సంరక్షణలో ఉన్న బాలలతో మాట్లాడి వారి బాగోగులపై ఆరా తీశారు. క్రమశిక్షణ, సహనం అనే లక్షణాలను అలవరచుకోవడం ద్వారా ఉన్నత స్థాయికి చేరవచ్చన్నారు. ఉచిత న్యాయ సహాయం కోసం డీఎల్ఎస్ ఏని సంప్రదించాలని సూచించారు.


పోలీస్‌స్టేషన్‌లో తనిఖీలు

దేవరపల్లి, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): దేవరపల్లి పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా కొవ్వూరు డీఎస్పీ జి.దేవకుమార్ రికార్డులు పరిశీ లించారు.నేర నియంత్రణలో భాగంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సాయంత్రం ఫుట్ పెట్రోలింగ్ చేయాలన్నారు. సైబర్‌నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటుచేయాలన్నారు.

సినిమా గైడ్

(రాజమహేంద్రవరం)

శ్యామల	: బాహుబలి
సూర్యమినీ	: డ్యూడ్
సూర్యప్యాలస్	: బైసన్
స్వామి	: బాహుబలి
అనుశ్రీ(సాయికృష్ణ)	: కె-ర్యాంప్
శివజ్యోతి	: బాహుబలి
రాజా	: మాస్‌జాతర
ఊర్వశి	: తెలుసు కదా
మేనక	: కాంతారా-1
రంభ	: మాస్ జాతర
అప్సర	: మాస్ జాతర
అశోక	: మాస్ జాతర
వీఎస్ మహల్(నామవరం)	: మాస్ జాతర
మురళీకృష్ణ(ధవళేశ్వరం)	: మాస్ జాతర
వెంకటసూర్య(కడియం)	: మాస్ జాతర
సత్యగౌరి (అనపర్తి)	: బాహుబలి
సూర్యశ్రీ (అనపర్తి)	: మాస్ జాతర
ఫార్చ్యూన్ సినిమాస్(రాజానగరం)	: మాస్ జాతర
రామకృష్ణ(కోరుకొండ)	: కాంతారా-1
గీతాసినిమాస్ (సీతానగరం)	: కాంతారా-1
శ్రీనివాస (గోకవరం)	: మాస్ జాతర
టీడీ సినీ మ్యాక్స్ (గోకవరం)	: బాహుబలి
లలితామహల్(రంపచోడవరం)	: కె-ర్యాంప్
నవయుగ(చింతూరు)	: కె-ర్యాంప్



34 బైక్‌లు, ఆటో స్వాధీనం

రాజమహేంద్రవరం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ప్రకాశంనగర్ పీఎస్ పరిధిలోని సీఐ బాజీలాల్ నారాయణపురం, ఆవ రోడ్, రాజానగరం పీఎస్ పరిధిలో సీఐ ప్రసన్న వీరయ్య గౌడ్ ఆధ్వర్యంలో తొర్రేడు, ఇతర చోట్ల ఆయా సీఐల పర్యవేక్షణలో మంగళవారం తెల్లవారుజామున ఆయా ప్రదేశాల్లోని నివాస ప్రాంతాలకు పోలీసులు చేరుకొని బృందాలుగా ఏర్పడి గృహాలు, పరిసరాలతో పాటు ఐదుగురు పాత నేరస్తుల ఇళ్లను తనిఖీలు చేశారు. ఎస్పీ నరసింహ కిశోర్ మాట్లాడుతూ కార్డన్ అండ్ సెర్చ్‌లో 200 వాహనాలను తనిఖీ చేసి రికార్డులు సరిగాలేని 34 ద్విచక్ర వాహనాలను, ఒక ఆటో సీజ్ చేశామన్నారు.



అప్పటి వరకూ ఎండ.. ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది.. చూస్తుండగానే వాన కురిసింది.. ఏకంగా గంటన్నర సేపు వదలకుండా వాన చినుకులు పడుతూనే ఉన్నాయి. దీంతో రోడ్లు కాలువలుగా మారాయి.

కురిసింది వాన..

గ్రామీణులకు గృహ వసతి

- 30లోపు దరఖాస్తుల స్వీకరణ

- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కీర్తి

రాజమహేంద్రవరం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో స్థలం ఉండి ఇళ్లులేని పేదలు ఈ నెల 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు.కలెక్టరేట్ నుంచి మంగళవారం ఆమె హౌసింగ్ పీడీ నాతి బుజ్జితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కేంద్రం ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ పథకం 2.0 కింద గృహ సౌకర్యం కల్పించనుందని తెలిపారు.ఈ మేరకు అర్హులను ఎంపిక చేయాలని రాష్ట్రానికి సూచనలు ఇచ్చిందన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలోనూ ఇల్లు లేని పేదలను గుర్తించి ఆవాస్ యాప్ ద్వారా వివరాలు నమోదు చేయించాలన్నారు. అర్హులు తమ గ్రామ సచి వాలయం పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్, లేదా గృహ నిర్మాణ శాఖ ఏఈ కార్యాలయం ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. లబ్ధిదారుల అర్హత నిర్ధారణకు అవసరమైన పత్రాలు సమర్పించాలని సూచించారు. లబ్ధిదారుడికి పక్కా ఇల్లు ఉండకూడదు. పూర్వం గృహ నిర్మాణ పథకాల్లో లబ్ధి పొంది ఉండకూడదని తెలిపారు. తగిన పత్రాలతో దరఖా స్తులు అందజేయాలని సూచించారు.



ఇదీ వెలుగుబంద కాలనీ.. ఈ కాలనీ దివాన్‌చెరువు ఊరికి 5 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. వెళ్లడానికి ఆటోలు ఉండవు.. అడవి మధ్య నుంచి రహదారి అన్నట్టు ఉంటుంది.. ఒంటరిగా వెళ్లడం కష్టమే. అటువంటి ప్రాంతంలో రాజమహేంద్రవరం పట్టణవాసులకు స్థలాలు ఇచ్చారు. నగరం నుంచి స్థలం వద్దకు వచ్చి వెళ్లాలంటే రూ.2 వేలు ఖర్చు.. అందుకే ఇక్కడ 11 వేల మంది ఇళ్ల నిర్మాణం చేపడితే ఉండేది మాత్రం 100 మంది.. అందులోనూ కొందరు ఇళ్లకు తాళాలు వేసుకుని వెళ్లిపోయారు. ఇదీ జగనన్న కాలనీలది ఇదే పరిస్థితి.

గూడు..చూడు!

పేదింటి కలత?

- వెంటాడుతున్న వైసీపీ తప్పిదాలు
- జిల్లాలో 429 లేఅవుట్లు
- అనేక చోట్ల అధ్వానం
- 62,624 ఇళ్లు శాంక్షన్
- వందల్లోనే గృహ ప్రవేశాలు
- కూటమి ప్రభుత్వం దృష్టి
- త్వరలో 10,794 గృహ ప్రవేశాలు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

పేదల ఇంటి కలనెరవేరేదెపుడో.. ఏళ్ల పాటు అద్దె ఇళ్లలో బతుకీడుస్తూ ప్రభుత్వం ఇళ్లు కట్టిస్తుందని ఆశపెట్టుకున్న కుటుంబాలు వేల సంఖ్యలోనే ఉన్నాయి.అయితే గత వైసీపీ ప్రభుత్వం పేదలకు ఆశ చూపి నిలువునా ముంచింది. జగనన్న కాలనీల పేరిట పనికిరాని స్థలాలను ఎంపిక పేదలకు ఇచ్చింది. అక్కడ ఇళ్లు కట్టలేరు.. కట్టుకున్నా ఉండలేరు. దీంతో అప్పటి తప్పిదాలు ఇంకా వెంటాడుతున్నాయి. కేవలం వందల్లో మాత్రమే పేద ప్రజలు ఆయా కాలనీల్లో ఇళ్లు కట్టుకున్నారు. కానీ అక్కడి పరిస్థితులు నివాస యోగ్యంగా లేక నేటికీ ఇబ్బంది పడుతున్నారు. మౌలిక సదు పాయాల్లేకపోవడంతో కొత్తవారెవరూ అక్కడకు రావడంలేదు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం త్వరలో 10,794 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి సామూహిక గృహ నిర్మాణాలు చేయడానికి సిద్ధం అవుతుంది. అయితే కాలనీలు మాత్రం నేటికీ సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నాయి.

జిల్లాలో 429 లేఅవుట్లు..

గత వైసీపీ ప్రభుత్వం పేదలందరికీ ఇళ్లు ఇస్తామని జిల్లాలో 429 లేఅవుట్లు వేసింది. పథకం ఆరంభంలో మూడు ఆప్షన్స్ ఇచ్చింది.. అందులో ప్రభుత్వమే ఇళ్లు కట్టిస్తుందని ఒక ఆప్షన్.. ఈ ఆప్షన్‌కే ఎక్కువ మంది మొగ్గు చూపడంతో గత వైసీపీ ప్రభుత్వం మాట మడతేసింది. ఆ ఆప్షన్ పక్కన పెట్టేసింది. మొదటి దశ కింద 45,051 ఇళ్లు, స్వంత స్థలాలు ఉన్నవారికి 17,573 ఇళ్లు మంజూరు చేసి హడావిడి చేసింది. అయితే ఇళ్ల నిర్మాణాలు ముందుకు సాగలేదు. స్థలాలు అంటూ ఇచ్చేశారు. పనికిరాని భూములను ఇళ్ల స్థలాలుగా కేటాయించేశారు. రాజమహేంద్రవరంలో జరిగిన సంఘటనే అందుకు ఉదాహరణ. బూరుగుపూడి ఆవ భూముల గురించి తెలియని వారుండరు.అటువంటిది వందలాది ఎకరాలను కోట్లాది రూపాయల పోసి కొనుగోలు చేసేశారు. చినుకుపడితే ఆవ భూముల్లో రెండు తాడి చెట్లు ఎత్తున నీరు నిలిచిపోతోంది. అటువ ంటి భూముల్లో ఇళ్ల పట్టా లిచ్చేశారు.. తీరా జనం తిరగబడడంతో వెనక్కి తగ్గారు. ప్రస్తుతం ప్రజలు జీవించడానికి అనుకూలంగా లేని లేఅవుట్లను కూటమి ప్రభుత్వం గుర్తించింది.

త్వరలో కూటమి గృహ ప్రవేశాలు

కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చి నోటీసులివ్వడంతో పాటు తామే అదనంగా కొంత డబ్బు ఇచ్చి కడతా మంటే కొందరు ముందుకు వచ్చారు. ప్రస్తుతం పాత కాలనీల్లో ఇళ్లను సాధ్యమైనంత వరకూ పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్లను పూర్తి చేసి గృహప్రవేశాలు చేయాలనే లక్ష్యంతో ఉంది. దీనిలో భాగంగా జిల్లాలో 10,794 ఇళ్లను పూర్తి చేసే లక్ష్యంతో ఉంది. ఇప్పటి వరకూ 7394 ఇళ్ల ను నిర్మించింది.ఇంకా 3400 ఇళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని కూడా పూర్తి చేయాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం పనిచేస్తోంది. ఈ ఇళ్లతో పాటు కొత్తగా లబ్ధిదారులకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, అర్బన్ ప్రాం తంలో రెండు సెంట్ల స్థలంతో ఇళ్ల నిర్మించే యోచనలో ఉంది.

ఏ నియోజకవర్గంలో ఎన్ని పెండింగ్..

అనపర్తి నియోజకవర్గంలో 1684 లక్ష్యంకాగా 650 పూర్త య్యాయి. ఇంకా 1034 వివిధ దశల్లో ఉన్నాయి. రాజమండ్రి రూరల్‌లో మొత్తం 514 లక్ష్యం కాగా 267 పూర్తయ్యాయి. 247 పూర్తి కావాల్సి ఉంది. రాజానగరంలో 824 లక్ష్యంకాగా 513 పూర్తయ్యాయి.311 పెండింగ్‌లో ఉన్నాయి. రాజమండ్రి అర్బన్‌లో 3060 లక్ష్యంకాగా 2953 పూర్తయ్యాయి. 143 పూర్తి కావాల్సి ఉంది. గోకవరంలో 211 లక్ష్యం కాగా 144 పూర్త య్యాయి.67 పూర్తి చేయాల్సి ఉంది. కొవ్వూరు నియోజక వర్గంలో 1724 లక్ష్యం కాగా 889 పూర్తయ్యాయి. 835 పూర్తి కావలసి ఉంది.నిడదవోలు నియోజక వర్గంలో 1005 లక్ష్యంకాగా 638 పూర్తయ్యా యి. 367 పూర్తి కావాల్సి ఉంది. గోపాలపురం నియోజక వర్గంలో 1736 లక్ష్యంకాగా 1340 పూర్తయ్యాయి. ఇంకా 396 పూర్తి కావాల్సి ఉంది.

అధ్వానంగా కాలనీలు..

మౌలిక సదుపాయాల్లేక కాలనీలు భయంకరంగా ఉన్నాయి. విద్యుత్ సౌకర్యం ఒకటే ఉంది. ప్రధాన రోడ్లు లేవు. ఇంటర్నల్ రోడ్లు లేవు.మంచినీటి సౌకర్యం లేదు. ఎవరైనా ఇల్లు కట్టు కుందామంటే అక్కడకు నిర్మాణ సామగ్రి తీసుకుని వెళ్లే దారి లేదు. మౌలిక సదుపాయాలు లేకపోవడంతో కొందరు ఇబ్బంది పడుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నమ్మకం కలిగి ఇపుడిపుడే ముందుకు వస్తున్నారు.





టీచర్లకు.. పరీక్ష

ప్రభుత్వ ఉపాధ్యాయులకు తప్పనిసరి

- 2011 ముందు వారికి అమలు
- రెండేళ్లలో ఉత్తీర్ణత అవకాశం
- 23 వరకు దరఖాస్తు గడువు
- డిసెంబర్ 10న పరీక్ష
- టెట్‌కు పెరిగిన డిమాండ్

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

టెట్..టీచర్స్ ఎలిజిబులిటీ టెస్ట్.. ఉపాధ్యాయ వృత్తిని చేపట్టేవారందరూ తప్పనిసరిగా ఎదుర్కోవాల్సిన పరీక్ష..ఈ పరీక్ష పాసైతేనే.. పాఠాలు చెప్పేందుకు అర్హులు. మరో వైపు ప్రభుత్వ పాఠశాలైనా.. ప్రైవేటు స్కూలైనా.. బడిలో పాఠాలు బోధించాలంటే ఈ పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాల్సిందే. 2011కి ముందు ఉపాధ్యాయులుగా విధుల్లోకి చేరిన వారందరూ ఈ పరీక్ష రాయాల్సిందే. రెండేళ్లలో టెట్ ఉత్తీర్ణత సాధించాలి.. ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలివి. ఈ నిబంధనలతో ఉపాధ్యాయులు పరీక్షకు సన్నద్ధం కావాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

23వరకు దరఖాస్తు గడువు

నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులతో పాటు ఈసారి ఇన్ సర్వీస్ టీచర్లకు టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్(టెట్) ఉత్తీర్ణత తప్పనిసరి చేయడంతో పరీక్ష నిర్వహణకు ప్రభుత్వం షెడ్యూల్ ఖరారు చేసింది. ఈ నెల 23వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాల్సి ఉంది. డిసెంబర్ 10న పరీక్ష ఉండడంతో పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. డిసెంబర్ 3 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. 150 మార్కుల చొప్పున రెండు పేపర్లను రాయాలి. డిసెంబర్ 10వ తేదీ ఉదయం 9.30 నుంచి ఒక సెషన్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మరో సెషన్ ఇలా రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తారు. వచ్చే ఏడాది జనవరి 2న టెట్ కీ విడుదల చేయనున్నారు. తుది కీ జనవరి 13న ప్రకటించిన అనంతరం 19న టెట్ ఫలితాలను ప్రకటించనున్నారు.

పది వేల మందిపైనే పరీక్షకు..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పది వేల మంది వరకూ ఇన్‌సర్వీస్‌లో ఉపాధ్యాయులు టెట్ రాయాల్సి ఉంటుంది. జిల్లాలో 6 వేల మంది ఉపాధ్యాయులు ఉన్నారు. వీరిలో నగం మందికి పైగా టెట్ రాయాల్సి ఉంది. 2012, 2014, 2018, 2025 నుంచి టెట్‌లో ఉత్తీర్ణులైన వారినే డీఎస్సీకి ఎంపిక చేస్తున్నారు. పేపర్-1, 2 క్వాలిఫై అయిన వారు మాత్రమే ఎంపిక య్యారు. 2011కు ముందు ఉద్యోగాల్లో చేరిన వారందరూ కచ్చితంగా టెట్ రాయాలి. ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఆదర్శ పాఠశాల, గురుకుల, మునిసిపల్ పాఠశాలల్లోను, గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న వారికి ఇదో పెద్ద పరీక్షలా ఉంది. టెట్ ప్రకటనపై ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఈ పరీక్షను ఎలా ఎదుర్కోవాలా అని 2011కి ముందు ఎంపికైన అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. 1994, 1996, 1998, 2000, 2001, 2002, 2003, 2008 డీఎస్సీ ఉపాధ్యాయులు తప్పనిసరిగా టెట్ రాయాలి.ఇదిలా ఉంటే 2030 ఆగస్టు 31న ఉద్యోగ విరమణ చేయనున్న ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్ గ్రేడ్-2, హెచ్‌ఎం తదితర కేడర్ల ఉపాధ్యాయులకు ఈ టెట్ నుంచి మినహాయింపునిచ్చారు.ఉపాధ్యాయ సంఘాలు టెట్ అర్హతపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని సంఘాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్లు దాఖలు చేశాయి. ఇన్ సర్వీస్ టీచర్లకు మినహాయింపు కోరుతూ కొంత మంది ఎమ్మెల్సీలు మంత్రి లోకేశ్‌ను కలిశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఎదురుచూస్తున్నారు.



పాట్‌హోల్ ఫ్రీ సిటీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాసు, కమిషనర్ రాహుల్ మీనా



జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా సత్యనారాయణ బాధ్యతలు

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనాసుపత్రి (జీజీహెచ్) సూపరింటెండెంట్‌గా నియమితులైన జనరల్ మెడిసిన్ హెచ్‌వోడీ డాక్టర్ పీవీవీ సత్యనారాయణ మంగళవారం తన ఛాంబర్‌లో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆయన కలెక్టర్ కీర్తి చేకూరి, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.డాక్టర్ పీవీవీ సత్యనారాయణను జీజీహెచ్‌లోని హెచ్‌వోడీలు, వైద్యులు, గైనిక్, నర్సింగ్ స్టాఫ్, కార్యాలయ ఉద్యో గులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

10 నుంచి లెప్రసీ సర్వే

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా ఈ నెల 10వ తేదీ నుంచి ప్రారంభమయ్యే లెప్రసీ సర్వేను విజయవంతం చేయాలని జిల్లా టీబీ, లెప్రసీ నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎన్.వసుంధర అన్నారు.లాలాచెరువు పరిధిలోని హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ - 1లో మంగళవారం బి-పాల్ ఎంటీబీ కేసుకు సంబంధించిన హోం విజిట్ నిర్వహించారు. పేషెంట్లకు అందుతున్న చికిత్స వివరాలపై ఆరా తీశారు. టీబీ సాధి యాప్‌ను క్షేత్రస్థాయిలో ఉపయోగించాలని సూచిం చారు.

మైనార్టీలకు ఉచిత శిక్షణ

రాజమహేంద్రవరం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఎస్ఐ, కానిస్టేబుల్, ఏపీ టెట్,డీఎస్సీ తదితర పోటీ పరీక్షలకు హాజరయ్యే మైనార్టీ అభ్యర్థులకు 'ది సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డవలప్‌మెంట్ ఆఫ్ మైనార్టీస్(సీఈడీఎం)' ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు.ఈ మేరకు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహక సంచాలకులు ఎం.సునీల్ కుమార్ తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ ద్వారా శిక్షణ పొందవచ్చ న్నారు. వివరాలకు విజ యవాడలోని సీఈడీఎం కార్యాలయం ఫోన్ 086629 70567లో సంప్రదించాలన్నారు.

గుంతల్లేని నగరంగా తీర్చిదిద్దుతాం

పాట్‌హోల్ ఫ్రీ సిటీ కార్యక్రమం ప్రారంభంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : రాజమహేంద్రవరంలో రూ 11 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణాలు, జంక్షన్ల అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. రాజమహేంద్రవరం కంబాలచెరువు ఇన్‌కంట్యాక్స్ కార్యాలయం ఎదురుగా నగరపాలక సంస్థ నిర్వహించిన పాట్‌హోల్ ఫ్రీ సిటీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ,కమిషనర్ రాహుల్‌మీనా హాజరై మాట్లాడారు. నగరంలో 507 పాట్‌హోల్స్‌ను గుర్తించామని వాటిలో ఇప్పటికి 79 పూడ్చామన్నారు. మిగిలిన 428 పాట్‌హోల్ (గుంతలు) పూడ్చే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. కేంద్రప్రభుత్వ సహకారంతో ఎన్ క్యాప్ నిధులు ద్వారా నగరంలో రోడ్లు, జంక్షన్లు అభివృద్ధి చేస్తామన్నారు. నగరంలో అనాలోచింతంగా గత పాలకులు చేపట్టిన కంబాలచెరువు ఆయకార్ భవన్ ఎదురుగా ఉన్న ఫౌంటైన్లు, సీతంపేట వాటర్ ట్యాంక్‌ల వద్ద ఫౌంటైన్ తొలగిస్తామన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఆయా జంక్షన్లు అభివృద్ధి చేస్తామన్నారు. కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ నగరంలో గుంతలన్నీ పూడ్చి ప్రజలుకు వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అనుశ్రీ సత్యనారాయణ, కాశీ నవీన్‌కుమార్, మజ్జి రాంబాబు, యైశ్రీను, దాస్యం ప్రసాద్, బాబి, నాగమణి పాల్గొన్నారు.

దిగజారుడు రాజకీయాలు మానుకోండి

మాజీ ఎంపీ భరత్‌కు ఎమ్మెల్యే సూచన

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు4(ఆంధ్రజ్యోతి): ప్రజలు మిమ్మల్ని తిరస్కరిస్తే దానిని తట్టుకోలేక మీ ఉనికిని కాపాడుకోవడం కోసం ఎదుటి వారిపై బురదజల్లేందుకు మరీ ఇంతలా రాజకీయాలను దిగజార్చేస్తారా అని వైసీపీ మాజీ ఎంపీ భరత్ రామ్ తీరుపై రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మండిపడ్డారు. రాజమహేంద్రవరంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కల్పిత వీడియోలు, ఆడియోలు తీసుకువచ్చి రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఇటువంటి రాజకీయాలు చేస్తేనే 2024లో ప్రజలు దెబ్బకొట్టారని ఇదే మళ్లీ 2029లో వైసీపీకి చావుదెబ్బ అవుతుందన్నారు. రాజమహేంద్రవరంలో 42 డివిజన్లలో తమ పార్టీ జెండాలు మోసే కార్యకర్తలు తనకు ఎప్పుడు అండగా ఉంటారన్నారు. నీ బలమేమిటో ఏ వార్డుకు వస్తావో భరత్ రామ్ నువ్వు చెబితే తేల్చుకుందామని సవాల్ చేశారు.



కలెక్టర్‌కు ఫిర్యాదు అందజేస్తున్న ఎమ్మెల్యే

భీమోలు భూవ్యవహారంపై కలెక్టర్‌కు ఎమ్మెల్యే ఫిర్యాదు

గోపాలపురం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : భీమోలు రెవెన్యూ పరిధిలో ఉన్న భూములపై సమగ్ర విచారణ చేపట్టి అవకతవకలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు కోరారు. ఈ మేరకు పలు అంశాలతో కూడిన ఫిర్యాదు పత్రాన్ని కలెక్టర్ కీర్తి చేకూరికి మంగళవారం అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో భీమోలు భూముల వ్యవహారంలో కోట్లాది రూపాయలు చేతులు మారాయన్నారు. ఈ ప్రాంతానికి సంబంధం లేని వ్యక్తులు తెర వెనుక నుంచి ఈ వ్యవహారం మొత్తం నడిపించారని దీనిపై సమగ్ర విచారణ చేపట్టి క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. గ్రామంలో అన్నదమ్ముల్లా బతుకుతున్న గ్రామస్తుల మధ్య తమ స్వార్థం కోసం అంతర్గత శక్తులు వివాదాలు సృష్టించి దండుకున్న సొమ్ములతో విలాసవంతంగా జీవిస్తున్నారన్నారు. ఈ వ్యవహారంలో ఉన్నది ఎంతటివారైనా వదిలిపెట్టేదేలేదన్నారు.

యూరియా కొరత రానివ్వం

ప్రస్తుతం 6,958 మెట్రిక్ టన్నుల నిల్వలు - కలెక్టర్ కీర్తి చేకూరి

రాజమహేంద్రవరం రూరల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : రానున్న రబీ సీజన్‌లో యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టామని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. కలెక్టరేట్‌లో మంగళవారం సాయంత్రం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా క్షేత్రస్థాయి అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తుగా సరిపడా యూరియా నిల్వలు కల్పించామని చెప్పారు. గత మూడేళ్ల రబీ సీజన్‌లో వినియోగించిన ఎరువుల సగటును పరిగణనలోకి తీసుకుని ఈ సీజన్‌కు తగినంత యూరియా అందుబాటులో ఉంచామన్నారు. ప్రస్తుతం జిల్లాలో 6,958 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందన్నారు. రబీ సీజన్‌లో 1,10,353 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా ప్రస్తుతానికి 22,202 మెట్రిక్ టన్నుల ఎరువులు నిల్వలు ఉన్నాయన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న దేవాలయాలు, మసీదులు, చర్చిలు ఇతర ప్రధాన ఆధ్యాత్మిక ప్రదేశాల వద్ద క్రౌడ్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆధ్యాత్మిక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటి లింక్‌ను పోలీస్, రెవెన్యూ అధికారులు పర్యవేక్షించాలన్నారు.

యువతలో నైపుణ్యాభివృద్ధికి కృషి

రాజమహేంద్రవరం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని యువతకు నైపుణ్యాభివృద్ధి పెంపొందించే దిశగా కృషి జరుగుతోందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. కలెక్టర్‌ని సదర్లాండ్ గ్లోబల్ సర్వీసెస్ కంపెనీ ఇండియా క్యాంపస్ హెడ్ మెర్లిన్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాజమహేంద్రవరంలో శిక్షణ కేంద్రాలు, డిగ్రీ ఫైనలియర్ విద్యార్థులకు 60 రోజుల పాటు శిక్షణ తదితర అంశాలపై చర్చించారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్‌తో పాటు ఏడాదికి రూ.2.5 లక్షల నుంచి రూ.3.5లక్షల వేత నంతో అదే సంస్థలో ఉద్యోగం లభిస్తుందన్నారు. 3 శిక్షణ కేంద్రాలు, ఒక ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా నగరాన్ని ట్రైనింగ్ హబ్‌గా అభివృద్ధి చేస్తామన్నారు.

ఓట్ల తప్పుల సవరణకు బుక్ ఎ కాల్ విత్ బీఎల్‌వో

ఓటర్లు తమ ఓటరు కార్డు, చిరునామా మార్పులు, సవరణలు, నమోదు, బదిలీ తది తర అంశాల పరిష్కారం, ఫిర్యాదులకు బూత్ లెవెల్ అధికారితో నేరుగా మాట్లాడ డానికి 'బుక్ ఏ కాల్ విత్ బీఎల్‌వో' అనే సదుపాయం అందుబాటులోకి వచ్చిందని కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. జాతీయ ఫిర్యాదుల సేవా పోర్టల్ కింద పని చేసే ఒక సమగ్ర ఆన్‌లైన్ ప్లాట్‌ఫాం అని తెలిపారు. ఈసీఐ వెబ్‌సైటు లేదా ఓటరు సర్వీసు పోర్ట ల్‌లో బుక్ ఎ కాల్ విత్ బీఎల్‌వో ఆప్షన్ ఎంచుకొని తమ అభ్యర్థన/ ఫిర్యాదును నమోదు చేస్తే 48 గంటల్లోగా సంబంధిత బీఎల్‌వో చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఈ సేవ లను ఓటర్లు ఉపయోగించు కోవాలని కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు తిరుగుడుమెట్ట విద్యార్థులు
రోగులకు మెరుగైన సేవలందించండి
డీసీహెచ్ఎస్ డాక్టర్ పద్మ
8

మత్స్యకారులకు లైసెన్స్‌లు తప్పనిసరి

● ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు


బంగారంపేటలో నిత్యావసరాలు పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు, నవంబరు4(ఆంధ్రజ్యోతి): మత్స్యకారులు తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మొంథా తుఫాన్ బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం మండలంలోని వాడపల్లి బంగారంపేటలో రైతు సేవా కేంద్రంవద్ద 120 మంది మత్స్యకారులకు ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం. నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కోవడానికి ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మత్స్యకారులను వేటకు వెళ్ళవద్దని చెప్పారు. వేటకు వెళ్లకపోతే జీవనభృతి కోల్పోతామని కొంతమంది చెప్పడంతో కలెక్టర్‌తో మాట్లాడామన్నారు. దీంతోమత్స్యకారుల లిస్టు తయారుచేయగా లైసెన్సులు లేకపోవడంతో కేవలం 145మంది మాత్రమే వచ్చారు. లైసెన్సులు లేకపోయిన చేపల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న అందరినీ నయోదుచేయాలని అధికారులకు సూచించగా నియోజకవర్గంలో మొత్తం 1330 మందిని నమోదు చేస్తామ న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు పొందాలంటే మత్స్యకారులందరూ తప్పనిసరిగా లైసెన్సు పొందాలన్నారు. జిల్లా అత్యధికంగా కొవ్వూరు మండలంలో 1048 మంది మత్స్యకారులకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఎంపీపీ కాకర్ల నారాయుడు, సర్పంచ్‌లు గెల్లా ప్రసాద్, జెట్టి బంగారయ్య, నాయకులు సూరపనేని చిన్ని, వీరమళ్ల రామకృష్ణ, మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

చాగల్లు(ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం బాధ్యతతో పనిచేస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం చాగల్లు ఎస్సీ ఏరియాలోని 48 మత్స్యకారుల కుటుంబాలకు నిత్యావసర సరుకులు ఎమ్మెల్యే, రకూటమి నాయకులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ సమయంలో ప్రభుత్వం తీసుకున్న ముందు జాగ్రత్త చర్యల వలన పెద్ద నష్టం తప్పిందన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

మండలంలోని చాగల్లు, ఊనగట్ల, కలవలపల్లి, మార్కొండపాడు, దారవరం గ్రామాలకు చెందిన ఆరుగురికి సీఎం సహాయనిధి చెక్కులు రూ. 3,34,498 విలువగల చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ నాదెళ్ళ శ్రీరామ్‌చౌదరి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ సూరపనేని చిన్ని, కూటమి నాయకులు తాళ్ళూరి శ్రీనివాసరావు, జొన్నకూటి సుబ్బారావు, బొడ్డు కేశవకుమార్, గ్రంధి రాంబాబు, మిరియాల సతీష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

భీష్మపంచక దామోదర హారతి మహోత్సవం

గోపాలపురం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): మంచి సాంగత్యంతోనే ఆధ్యాత్మిక చింతనలో పురోగాభివృద్ధి సాధిస్తామని మెంటర్ శ్రీమతి కల్యాణీప్రసాద్ వెలగ అన్నారు. గోపాలపురం గ్రామానికి చెందిన ఆచంట గరీష్మరావు నివాసంలో భీష్మపంచక దామోదరహారతి మహోత్సవం మంగళవారం నిర్వహించారు. శ్రీమాన్‌శ్రీలీలా పురోషత్తమ ప్రభుజీచే దామోదర హారతి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉన్నతస్థాయికి చేరేందుకు క్రీడలు దోహదం

● ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు


దేవరపల్లిలో ఫుట్‌బాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు

దేవరపల్లి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలంటే ఆటు పోటులు తట్టుకోవాలని, అలాగే క్రీడలతో మానసిక ప్రశాంతత, శారీరక ధృడత్వ కలిగి ఉంటారని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు పేర్కొన్నారు. దేవరపల్లిలో అంబటి సత్యనారాయణరావు జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం ఉమ్మడి పశ్చిమ గోదావరిజిల్లా ఎస్‌జీఎఫ్ ఫుట్‌బాల్ బాలబాలికలు అండర్-14, 17 ఎంపిక పోటీలు జరి గాయి. ఎమ్మెల్యే మద్దిపాటి ఫుట్‌బాల్ పోటీలను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో క్రీడలకు అంత ప్రాధాన్యంఉండేదికాదని ఇటీవల క్రీడలకు ప్రాచుర్యం పెరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత క్రీడాకారులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని క్రీడాకారుడు స్పోర్ట్స్ కోటాలో 3శాతం రిజర్వేషన్ కల్పించామని, రాష్ట్రంలో స్పోర్ట్స్ కోటాలో 2025 డీఎస్సీలో 425 మందికి ఉద్యోగాలు వచ్చాయని దేవరపల్లి మం డలంలో 14మంది పీఈటీలుగా ఉద్యోగాలు పొందార న్నారు. జాతీయ అంతర్జాతీయ క్రీడా పోటీల్లో గోపాలపురం నియోజకవర్గంలో పేరుప్రఖ్యాత లున్నాయన్నారు. శాప్ ఛైర్మన్ రవి నాయుడుతో తాను సంప్రదించానని గోపాలపురంనియోజక వర్గంలో దేవరపల్లిలో అసంపూర్తిగా నిలిచిపోయి న మినీ స్టేడియం పూర్తిచే స్తామని, గోపాలపురంలో క్రీడా స్టేడియం ఏర్పాటుచేస్తామన్నారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ దేవరపల్లిలో అసంపూర్తిగా నిలిచిపోయిన క్రీడాస్టేడియానికి రూ.కోటి 50లక్షలు మంజూరు చేశారని, ఈ స్టేడియం నిర్మిస్తామన్నారు. రాష్ట్రంలో 43వేల విద్యాసంస్థల్లో క్రీడల అభివృద్ధికి ఒక్కో స్కూల్‌కు రూ.30వేలు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్రంలో నాలుగు క్రీడాసెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. నెల్లూరు, కాకినాడ, విశాఖపట్నం, తిరుపతిల్లో స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేశామన్నారు. గోపాలపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ సువర్ణరాజు మాట్లాడుతూ జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయస్థాయిలో దేవరపల్లి మండలం క్రీడల్లో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అనంతరం క్రీడాకారులకు దాతలు అందజేసిన క్రీడాదుస్తులను ఎమ్మెల్యే అందజేశారు. మండలంలో 14మంది ఉద్యోగాలు సాధించిన పీఈటీలను ఎమ్మెల్యే మెమెంటోలు అందజేసి సత్కరించారు. మండల టీడీపీ అధ్యక్షుడు ఆంద్రూ అనిల్, సొసైటీఅధ్యక్షుడు ఉప్పులూరి రామారావు, టీడీపీ సీనియర్ నాయకులు గన్నమని హరికృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ నా గేంద్ర, టీడీపీ, జనసేన నాయకులు కాట్రు భీమ రాజు, కొండపల్లి దొరయ్య, మాధవరపు వెంకటే శ్వరరావు, గద్దే రమాదేవి, మెంటిమి అమరావతి, స్కూల్ ఛైర్మన్ వేములరాజు, డీవైఈవో సుధాకర్, వ్యాయమా ఉపాధ్యాయులు ఓరుగంటి నాగరాజు, రామకృష్ణ రాజు, కృష్ణబాబు, మహరాజ్ పాల్గొన్నారు.

బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు సమిశ్రగూడెం విద్యార్థి ఎంపిక


బండి నాగేశ్వరి

నిడదవోలు, నవంబరు 4 (ఆంధ్ర జ్యోతి): నిడదవోలు మండలం సమిశ్రగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బండి నాగేశ్వరి రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.జిలానీ తెలిపారు. విద్యార్థిని బండి నాగేశ్వరి ఈనెల 5,6 తేదీ ల్లో తిరుపతిలోని శ్రీనివాస్ స్పోర్ట్సు కాం ప్లెక్స్‌లో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో మన జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నా రని తెలిపారు. విద్యార్థిని బండి నాగేశ్వరిని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బండి జయకర్, ఫిజికల్ డైరెక్టర్ జి.రాజేష్, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అభినందించారు.

పోలీస్‌స్టేషన్‌లో వార్షిక తనిఖీలు


రికార్డులు పరిశీలిస్తున్నకొవ్వూరు డీఎస్పీ దేవకుమార్

దేవరపల్లి, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): దేవరపల్లి పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా కొవ్వూరు డీఎస్పీ జీ.దేవకుమార్ రికార్డులు పరిశీలించారు. డీఎస్పీ జీ.దేవకుమార్ మాట్లాడుతూ నేర నియంత్రణలో భాగంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు జరుగకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని, సాయంత్రం ఫుట్ పెట్రోలింగ్ చేయాలన్నారు. సైబర్‌నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటుచేయాలన్నారు. చిన్నారులపైన మహిళలపై నేరాలు జరుగకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని వారికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ ఇమేజ్ పెంచే విధంగా సిబ్బంది అందరితోనూ సమన్వయంగా ఉండాలన్నారు. క్రైమ్‌రేటు తగ్గించాలని పోలీసులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందించండి

● డీసీహెచ్‌ఎస్ డాక్టర్ పద్మ


నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేస్తున్న డాక్టర్ పద్మ

నిడదవోలు, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన సేవలు అందాలని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సేవల కో ఆర్డినేటర్ డాక్టర్ పద్మ అన్నారు. మంగళవారం నిడదవోలు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్ర(ప్రభుత్వ ఆసుపత్రి)ని డీసీహెచ్‌ఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వైద్యాధికారులు సిబ్బందితో మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలు అందించడంతోపాటు పారిశుధ్య పరిరక్షణకు పెద్దపీట వేయాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా సేవలు అందాలని ఆమె ఆదేశించారు. త్వరలోనే ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యాధికారుల పోస్టుల భర్తీకి కృషి చేస్తున్నామన్నారు.

ఫైర్‌స్టేషన్‌ను దేవరపల్లిలోనే ఏర్పాటుచేయాలి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కీ నాగేంద్ర


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగేంద్ర

దేవరపల్లి, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): ఫైర్‌స్టేషన్‌ను దేవరపల్లిలోనే ఏర్పాటుచేయాలని జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కీ నాగేంద్ర అన్నారు. దేవరపల్లిలో మంగళవారం జరిగిన విలేఖర్ల సమావేశంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కీ నాగేంద్ర మాట్లాడుతూ దేవరపల్లి మండలంలో బీజేపీ ప్రవాసయోజన కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలను పర్యటించి సమస్యలు తెలుసుకుంటామన్నారు. గోపాలపురం నియోజకవర్గంలో ఎన్నేళ్లుగా ఫైర్‌స్టేషన్ ఏర్పాటుచేసుకోవాలని ప్రజలు రైతుల నుంచి డిమాండ్ వచ్చిందని మంజూరైన ఫైర్‌స్టేషన్‌ను దేవరపల్లిలో కాకుండా మరోచోట ఏర్పాటుచేయాలని ఆలోచనలో ఉన్నట్లు తెలిసిందని గోపాలపురం నియోజకవర్గాన్ని అన్నివిధాలా మధ్యలో ఉన్న దేవరపల్లిలోనే ఏర్పాటుచేయాలని గోపాలపురం, దేవరపల్లి మండలాల్లో ఎక్కువగా పొగాకుతోటలు ఉన్నాయని బ్యారన్లు అగ్నిప్రమాదానికి గురవుతున్నాయని దీనికి దేవరపల్లే అనుకూలమన్నారు. దేవరపల్లిలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిలతో మాట్లాడతామన్నారు. గ్రామస్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేస్తామన్నారు. దేవరపల్లిలో ఎస్సీ శ్మశానవాటికకు ప్రహరీ నిర్మించాలని, గ్రామాల్లోని రోడ్లను నిర్మించాలని, పొలాలకు వెళ్లే పుంతరోడ్లు, లింకు రోడ్లను ఏర్పాటుచేయడానికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు దున్నా సుమన్‌బాబు, దేవరపల్లి మండల అధ్యక్షుడు కోలా రామకృష్ణ, జిల్లా కార్యదర్శి అల్లంకి సత్యనారాయణ, పుట్టా హరిప్రసాద్, ముప్పిడి రాజు, నడింపల్లి పుల్లంరాజు, సీహెచ్ బాబ్జీ, తదితరులు పాల్గొన్నారు.

'ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి'



దేవరపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, జెండాఊపి ధాన్యం కొనుగోలు రవాణా ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

దేవరపల్లి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకుంటే గిట్టుబాటు ధర లభిస్తుందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు పేర్కొన్నారు. దేవరపల్లిలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఇటీవల కురిసిన తుఫాన్ వలన తడిచిన, రంగు మారిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు ఉప్పులూరి రామారావు, టీ డీపీ అధ్యక్షుడు ఆంద్రూ అనిల్, టీడీపీ నాయకులు గన్నమని హరికృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ నాగేంద్ర, సొసైటీ సీఈవో కల్లూరి శ్రీనివాస్‌శర్మ, వ్యవసాయ శాఖాధికారి కె.కమలరాజు, సొసైటీ డైరెక్టర్ కవల సీతారత్న సూర్యకుమారి, తంగెళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తాళ్లపూడి,(ఆంధ్రజ్యోతి): ఎన్డీయే ప్రభుత్వం రైతులకు మేలుచేసే విషయంలో అనేక ఆలోచనలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని వేగేశ్వరపురం గ్రామంలో ఖరీఫ్ సీజన్లో పండించిన ధాన్యం కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ధాన్యం రవాణా చేసే లారీకి జెండా ఊపి కొనుగోలును ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సేవాకేంద్రాల ద్వారా ధాన్యం మిల్లులకు తరలించిన 24 గంటలలోపే రైతు ఖాతాలోకి డబ్బులు వేస్తూ, ధాన్యం సంచుల కొరత లేకుండా సరఫరా చేస్తూ గొట్టుబాటు ధర కలిపిస్తూ గత ప్రభుత్వం కంటే మేలైన పద్ధతులను ఎన్డీయే ప్రభుత్వం పాటిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ నాందెళ్ల శ్రీరామ్, ఏఎంసీ వైస్ ఛైర్మన్‌రేఖపల్లి మంగామణి, సిద్దా దుర్గారావు, కైగాల శ్రీనివాస్, నామన పరమేశ్వరరావు, నామా కొండబాబు, అనపర్తి ప్రసాద్, ఇండుగుల రామకృష్ణ, చెవ్వూరి బంగా రాజు, తైలం పోచారావు, వ్యసాయ శాఖ ఏడీఏ సీహెచ్ శ్రీనివాస్, తహసీల్దార్ లక్ష్మీలావణ్య, ఏవో రుచిత, సిఎస్‌డిటి దివాకర్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

'ప్రకృతి వ్యవసాయంతో కూరగాయలు పండించాలి'


మహిళలకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పెరవలి, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తీపర్రులో కూరగాయల తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ప్రకృతి వ్యవసాయ శిక్షణ అధికారులు రామకృష్ణ మాట్లాడుతూ మహిళా రైతులు నల్లి మహాలక్ష్మి, పాతూరి మనోరంజని, పట్నూరి దుర్గ, ప్రకృతి వ్యవసాయపద్దతులు , ఏటీఎం (నిరంతరం ఆదాయం) వచ్చే విధంగా కూరగాయలను పెంచి తద్వారా ఆదాయం పొందుతున్నారని తెలిపారు. అదేవిధంగా పట్నూరి నాగేశ్వరరావు ఐదు అంచెల పంటల విధానంలో భూమి బలంకోసం నవధాన్యాలు వేసిన పంటల విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ రైతు తీపర్రు సొసైటీ అధ్యక్షుడు కంటిపూడి సూర్యనారాయణ హాజరై మాట్లాడుతూ ప్రతీ ఇంటివద్ద ప్రతీ మహిళా కొద్దిపాటి భూమిలోగాని కుండీలలోగాని కూరగాయలను పెంచుకుంటే కూరగాయలు కొనే అవసరం లేకుండా ఆరోగ్యకరమైన కూరగాయలు పొందవచ్చునని తెలిపారు. జీపీఈ రామకృష్ణ, ప్రకృతి వ్యవసాయా ధికారి గౌతం మాట్లాడుతూ ద్రవ, ఘనజీవామృతాలు గురించి కషాయాలు తయారి గురించి తెలిపారు. సంబంధిత అధికారులు దుర్గాదేవి, దేవి, వెంకటరావు, ఉమ, సత్యనారాయణ, పాల్గొన్నారు.

వరి పంట కోత ప్రయోగాలు


చాగల్లులో పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్న దృశ్యం

చాగల్లు, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన చాగల్లులో ఆళ్ళ హరిబాబు వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం వరిపంట కోత ప్రయోగం నిర్వహించారు. అరసెంటు పొలంలో చేసిన ప్రయోగం ద్వార ఎకరాకు 39బస్తాల దిగుబడి వస్తుందని అంచనా వేయడం జరిగింది. కొవ్వూరు డివిజన్ ఉపగణాంక అధికారి పి విజయ భారతి వట్లాడుతూ ఈఖరీఫ్ సీజన్‌లో 32 పంటకోత ప్రయోగాలు నిర్వహించవలసి ఉండగా ఇప్పటి వరకు 6 ప్రయోగాలు చేయడం జరిగిందన్నారు. దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైరన్ ఆళ్ళ హరిబాబు, మండల సహాయ గణాంకఅధికారి యు చిన్ని, వీఏఏలు పూర్ణిమ, అశోక్, పోశారావు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం



పెరవలి, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): పెరవలి రైతు బజారు షెడ్డువద్ద ఒక గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కానూరు-నరసాపురం రోడ్డులో వంతెనవద్ద సుమారు 50 నుంచి 55 సంవత్సరాల వయస్సుగల వ్యక్తి చనిపోయి ఉన్నాడని సిమ్మెంటు రంగు ప్యాంట్, నీలం రంగుచొక్కా ఉందన్నారు. సుమారు 5 అడుగుల 3అం గులాల ఎత్తు ఉన్నారని తెలిపా రు. మృతదేహాన్ని తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి మార్చురీకి తరలించామన్నారు. ఆచూకీ తెలిసిన వారు తమను సంప్రదించాలని సూచించారు.

బిక్కవోలు సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి రాహు, కేతు పూజలు

బిక్కవోలు, నవంబరు4(ఆంధ్రజ్యోతి): బిక్కవోలులోని ప్రాచీన శ్రీకుమారసుబ్రహ్మణ్యేశ్వర స్వామికి భక్తులు రాహు, కేతునివారణ పూజలు చేశారు. కార్తీకమాసం రెండో మంగళవారం కావడంతో అధికసంఖ్యలో భ క్తులు స్వామి దర్శనాలకు వచ్చారు. కాల, సర్పదోష నివారణార్థం పూజలు చేశా రు. భక్తులకు అన్నప్రసాదాన్ని ఏర్పాటుచేశారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు

తాళ్లపూడి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) మండలంలోని తిరుగుడుమెట్ట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఇద్దరు విద్యార్థులు రగ్బీ గేమ్‌లో జిల్లాస్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.లక్ష్మీనారాయణశాస్త్రి తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు జల్లూరి రాజేష్, గోతం సుధీర్‌బాబులను పలువురు అభినందించారు. ఈ నెల 6, 7వ తారీఖులలో కృష్ణా జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ గంగా భవాని, ఉపాధ్యాయులు సీహెచ్ శ్రీనివాస్, కె.అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

యుద్ధప్రతిపాదికన అన్న క్యాంటీన్ నిర్మాణ పనులు


అన్నక్యాంటీన్ భవన నిర్మాణ పనులు చేస్తున్న దృశ్యం

గోపాలపురం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ ముఖ్య కేంద్ర మైన మండలంలో మంజూరైన అన్నక్యాంటీన్ భవననిర్మాణ పనులు యుద్ధప్రతిపాదికన జరుగుతున్నాయి. ఈ ఏడాది ఆగస్టు 27న ఎమ్మెల్యే మద్దిపాటి ఈ భవన నిర్మాణానికి భూమి పూజలు చేశారు. రెండు నెలల్లోనే ఈ భవన నిర్మాణపనులు శరవేగంగా జరగటంతో అన్నా క్యాంటీన్ పనులు రోజురోజుకూ తుదిరూపు దిద్దుకోవడం, ఈ క్యాంటీన్ డిసెంబర్ నాటికి పూర్తిచేసే దిశగా పనులు జరుగుతున్నాయి.

మండల కేంద్రానికి చేరుకున్న 108 వాహనం


కొత్తగా తీసుకువచ్చిన 108 వాహనం

గోపాలపురం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): అత్యవసర పరిస్థితుల్లో రోడ్డు ప్రమాదాలకుగురై ప్రాణపా య స్థితిలో ఉన్నవారిని తక్షణ వైద్య సహాయం అందించే 108 నూతన వాహనం గోపాలపురం మండల కేంద్రానికి మంగళవారం చేరుకుంది. గతంలో మండలంలో అత్యవసర కేసులు వైద్యం నిమిత్తం సేవలందించిన 108వాహనం సుదీర్ఘకాలంగా ఇక్కడ సేవలందించటంతో మరమ్మతులకు లోనైంది. దీంతో అత్యవసర సమయంలో మార్గమధ్యంలో మొరాయించటంతో రోగులు నానా ఇబ్బందులు పడేవారు. అత్యవ సర సమయం లో వాహనం పనిచేయడంలేదని స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజుకి కూట మి నాయకులు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు కృషితో గోపాలపురం మండలానికి పాత వాహనం స్థానంలో నూతన 108 వాహనం వచ్చింది. ఈ వాహనాన్ని త్వర లోనే ఎమ్మెల్యే మద్దిపాటి ప్రారంభిస్తారని కూటమి నాయకులు తెలిపారు.

విద్యార్థులకు జంక్‌ఫుడ్‌పై అవగాహన


జంక్ ఫుడ్‌పై అవగాహన కలిపిస్తున్న మానవతా సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్

తాళ్లపూడి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): తాళ్లపూడి ప్రభు త్వ ఉన్నత పాఠశాలలో మంగళ వారం విద్యార్థులకు జంక్‌ఫుడ్ తినడం వలన ఆరోగ్యం పాడవు తుందని విద్యార్థులకు మానవతా సంస్థ ఆధ్వర్యంలో అవగా హన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు వెలుగుబంటి శ్రీనివాస్ మాట్లాడుతూ జంక్ ఫుడ్‌తో ఆరోగ్యం పాడవుతుందని ప్రోటీన్స్‌గల ఆహారం తీసుకోవడంవలన ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. జంక్ ఫుడ్‌కి దూరంగా ఉన్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందించారు. కార్యక్రమంలో మానవతా సంస్థ సభ్యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.